విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
బుధవారం 24 జనవరి 2024 8పేజీలు

ఏఐటియుసి ఆధ్వర్యంలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక

విద్యుత్ మీటర్ రీడర్స్ నూతన సమితి ఏర్పాటు

విశాలాంధ్ర - తిరుపతి : విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆ సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలకు సన్నద్ధమవుతున్నామని విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు బ్యాంక్ అకౌంట్ నుండి జీతాలు ఇవ్వకుండా చేతికి అందిస్తున్నారని ఇది సరైనది కాదని ఈఎస్ఐ కార్మికుల జీతాలలో పడుతున్న ఈఎస్ఐ కార్డుల పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతోందని అందువల్ల ఆరోగ్య సమస్యలతో వేలాది రూపాయలు ప్రైవేట్ హాస్పిటల్స్ కి చెల్లించాల్సి వస్తుందని వారు అన్నారు ఈ సందర్భంగా నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షులుగా గంగులప్ప ప్రధాన కార్యదర్శిగా మునిరెడ్డి వైస్ ప్రెసిడెంట్గా రమేష్ వర్కింగ్ కమిటీ సభ్యులుగా శ్రీనివాసులు కోదండన్ రవి నోమేష్ మధు గుణశేఖర్ ఈనుకోవడం జరిగింది ఈ కమిటీని ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఉదయ్ కుమార్ ప్రకటించారు ఈ కార్యక్రమంలో రాయలసీమ అధ్యక్షులు జయమని కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో మహిళల ఆరోగ్యం కోసం

క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం

8లో

భారతీయ కళలను విశ్వవ్యాప్తం చేయాలి

- టీటీడీ పాత పరిపాలన భవనంలో సంగీత, నృత్య మ్యూజియం ఏర్పాటు
- త్వరలో కళాశాలలో వజ్రోత్సవాలు : జేఈవో సదా భార్గవి

విశాలాంధ్ర- తిరుపతి : భారతీయ పురాతన సంస్కృతి, సాంప్రదాయాలైన సంగీత, నృత్య కళలను విశ్వవ్యాప్తం చేసి, భవిష్యత్ తరాలకు అందించాలని జేఈవో శ్రీమతి సదా భార్గవి పిలుపుని చ్చారు. తిరుపతిలోని ఎస్వీ సంగీత నృత్య కళాశాలను మంగళవారం జేఈవో అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, శ్రీవారి అనుగ్రహంతో టీటీడీ తరతరాలుగా మన పూర్వీకులు అందించిన ప్రాచీన కళలకు ప్రాణం పోస్తున్న గొప్ప సంస్థ అన్నారు. సంగీతం, నృత్యం అతి కష్టమైన, మనస్సుకు దగ్గరగా ఉన్న విద్య అని చెప్పారు. ఎంతో చరిత్ర ఉన్న సంగీత నృత్య కళాశాల, విశ్వవిద్యాలయం స్థాయికి చేరుకోవడానికి అధ్యాపకులు, విద్యార్థులు కృషి చేయాలన్నారు. అంతర్జాతీయ స్థాయిలో అద్భుతమైన ప్రదర్శనలు ఇవ్వాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు టీటీడీ స్కాలర్‌షిప్ రూపంలో లక్ష రూపాయలు అందిస్తోందని చెప్పారు. శ్రీ గోవిందరాజస్వామి ఆలయం వెనుక ఉన్న పాత టీటీడీ పరిపాలన భవనంలో సంగీత, నృత్య మ్యూజియం ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. కళాశాలలోని విద్యార్థుల సౌకర్యార్థం రూ.11 కోట్లతో నూతన హాస్టల్ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. కళాశాలలో వజ్రోత్సవాలు వారం రోజులు పాటు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఎస్వీ సంగీత, నృత్య కళాశాల విద్యార్థులు తమ సంగీత, నృత్య, వాద్య సంగీతంలో శ్రీవారి కీర్తిని విశ్వవ్యాప్తం చేయాలని పిలుపునిచ్చారు. సిఈవో శేష శైలేంద్ర మాట్లాడుతూ, మన వేదాలలో ఉన్న పురాతన కళలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. భారతదేశం భరతనాట్యం, కూచిపూడి తదితర నాట్యాలు సంగీత వాద్య కళల సమూహం మన్నారు. భారతీయ జీవన విధానం మన సంస్కృతిపై ఆధారపడి ఉంటుందని, మన సంస్కృతి సాంప్రదాయాలను నిలబెట్టిన సనాతన మహర్షులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కళాశాల స్థాయిలోనే అష్టాదశ ప్రాజెక్ట్ రావడం గొప్ప విషయమన్నారు. మన వేదాల్లోని సంస్కృతిని కళాకారులు ఏ విధంగా ప్రదర్శించాలి, తదితర అంశాలను వివరించారు. అనంతరం ఎస్వీ డోలు, నాదస్వరం పాఠశాలలో 6 సంవత్సరాల డిప్లమో కోర్సు పూర్తి చేసిన 19 మంది విద్యార్థులకు లక్ష రూపాయలు గౌరవ పారితోషికాన్ని జేఈవో విద్యార్థులకు అందించారు. తరువాత విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అంతకుముందు జేఈవో, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి కళాశాలలోని అన్ని విభాగాలను పరిశీలించి, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఈవో భాస్కర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ఉమా ముద్దు బాల, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీ నిర్ణయం మేరకే ఎన్నికల్లో పోటీ

- చిత్తూరు ఎంపీ రెడ్డప్ప

విశాలాంధ్ర -చిత్తూరు: పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకే తాను ఎన్నికల్లో పోటీ చేస్తానని చిత్తూరు ఎంపీ రెడ్డప్ప తెలిపారు. మంగళవారం చిత్తూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి లు నిర్ణయమరకే తాను పోటీ చేస్తానని పేర్కొన్నారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో పలువురు తనను వ్యతిరేకిస్తున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని, తనకు ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామికి ఎలాంటి విభేదాలు లేవన్నారు. ఎన్నికల్లో అన్ని సర్దుకుపోతాయని ఇందులో ఎవరు ఎలాంటి అపోహలు చందాల్సిన అవసరం లేదన్నారు.

ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన రాజస్థాన్ ఎన్ ఎఫ్ ప్రతినిధులు

విశాలాంధ్ర- తిరుపతి రూరల్ : రామచంద్రపురం మండలంలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను తిరుపతి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముఖం ఆధ్వర్యంలో రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన నేచురల్ ఫామింగ్ ప్రతినిధులు సందర్శించారు.

2లో

ఇద్దరు నేరగాళ్ళు అరెస్ట్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి పరిసర ప్రాంతాలలో గత మూడు సంవత్సరాలుగా తప్పించుకొని చైన్ స్నాచింగ్, ఆర్థిక నేరాలు చేస్తున్న ఇద్దరు దొంగలు అరెస్టు. ఒంటరిగా వయస్సు పైబడిన ఆడవారే టార్గెట్.. మాయమాటలు చెప్పి.. వారి మెడలోని బంగారు చైన్ లను లాక్కొని పారిపోవడమే వీరి నేర వృత్తి. జిల్లా వ్యాప్తంగా పలు పోలిస్ స్టేషన్ల పరిధిలో సుమారు 14 కి పైగా దొంగతనములు, చైన్ స్నాచింగ్, మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడిన ముద్దాయిలు. సుమారు రూ.46,93,500/- ల విలువ గల 803 గ్రాముల బంగారు, 900 గ్రాముల వెండి ఆభరణములు, ఒక రాయల్ ఎన్ ఫీల్డ్ మోటార్ సైకిల్, 4 కేజిల గంజాయి మరియు ఒక హోండా డ్రీమ్ మోటార్ సైకల్ స్వాధీనం చేసుకున్న తిరుచానూరు పోలీసులు .ఇప్పటివరకూ ఎవరూ పట్టుకోలేని ముద్దాయిలపై ఖచ్చితమైన నిఘా పెట్టి, మొట్టమొదటిసారిగా వీరిని పట్టుకున్న తిరుచానూరు పోలీసులు. అనుమానాస్పద వ్యక్తులు తారసపడితే వెంటనే పోలీసు వారికీ సమాచారం అందించండి. ఇంటికి తాళం వేసి సుదూర ప్రాంతాలకు వెళ్ళే ప్రజలు పోలీసు వారు అందించే సేవలను సద్వినియోగం చేసుకోండి, ఈ సేవలు పూర్తిగా ఉచితం. జిల్లా ఎస్పి పి.పరమేశ్వర రెడ్డి ఐపిఎస్.,అరెస్ట్ చేసిన ముద్దాయిల వివరాలు:- 1. పాపాని క్రాంతి కుమార్ ఏ క్రాంతి, వయస్సు: 26 సం.లు, లేట్ పాపాని శ్రీనివాసులు నాయుడు, బిసనేతం, నగరి మండలం. ప్రస్తుతం: మధురా నగర్, తిరుపతి. 2. యమలం జ్ఞానేష్ కుమార్ ఏ చంటి, వయస్సు:25సం.లు, లేట్ ఆర్ముగం, రోడ్, తిరుపతి. కేసు వివరాలు:-ఇటీవల కాలంలో తిరుపతి నగరం తో పాటు జిల్లా వ్యాప్తంగా పలు దొంగతనాలు, చైన్స్ స్నాచింగ్, ద్విచక్ర వాహనాలను దొంగతనాలు చేసే ఇద్దరు గజ దొంగలను అరెస్టు గురించి, కేసుల వివరాలను మంగళవారం నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు విలేకరుల సమావేశం లో జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర్ రెడ్డి ఐపిఎస్., వెల్లడించారు. జిల్లా క్రైమ్ అదనపు ఎస్పి విమలా కుమారి పర్యవేక్షణలో, చంద్రగిరి సబ్-డివిజన్ డిఎస్పి యశ్వంత్ వారి ఆధ్వర్యంలో, తిరుచానూరు సిఐ శివ ప్రసాద్ రెడ్డి, ఎస్ఐ జగన్నాధ రెడ్డి మరియు సిబ్బందిని ప్రత్యేక బృందాలుగా ఏర్పరచి చైన్ స్నాచర్ల కోసం విస్తృతంగా గాలిస్తుండగా, ముందస్తుగా రాబడిన పక్కా సమాచారం మేరకు మోస్ట్ వాంటెడ్ దొంగలు అయిన పాపాని క్రాంతికుమార్ ఏ క్రాంతి మరియు అతనికి సహకరించిన యమలం జ్ఞానేష్ కుమార్ ఏ చంటి లను తిరుపతి-రేణిగుంట రోడ్డు 150 బైపాస్ రోడ్ లోని వార్త క్రాస్, వద్ద ఈ రోజు 23.01.2024 వ తేదీన ఉదయం 09:00 గంటలకు అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఈ ముద్దాయిలిద్దరూ తిరుపతి నగరంతో పాటు 14 కేసులలో,7 తిరుచానూరు-4, తిరుపతి రూరల్-6, అలిపిరి-1, ఎస్.వి.యు. క్యాంపస్-1, పాకాల-1, తిరుపతి ఈస్ట్-1 పోలీసు స్టేషన్ల పరిధిలో నేరాలకు పాల్పడి ఉన్నారు. వారిని సమగ్రంగా దర్యాప్తు చేసి, వీరి వద్ద రూ.44,16,500/- రూపాయల విలువ కలిగిన 803 గ్రాముల బంగారు

2లో

నేరగాళ్ళు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి) ఆభరణాలు, రూ.69,000/- ల విలువ కలిగిన 900 గ్రాముల వెండి ఆభరణములు, రూ.1,50,000/- విలువ కలిగిన రాయల్ ఎన్ ఫీల్డ్ మోటార్ సైకిల్, రూ.8000/- విలువ కలిగిన 4 కేజిల గంజాయి మరియు రూ.50,000/- విలువ గల హోండా డ్రీమ్ మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకోవడమైనది. మొత్తం విలువ రూ. 46,93,500/- (నలబై ఆరు లక్షల తొంబై మూడు వేల ఐదువందలు రుపాయలు) స్వాధీనం చేసుకోవడమైనదన్నారు.ఈ ముద్దాయిలు గత మూడు సంవత్సరాలుగా, తిరుపతి నగరం లో తిరుగుతూ ఒంటరిగా వయస్సు పై పడిన ఆడవారిని టార్గెట్ చేసుకొని, వారికి మేము మీ పిల్లలకు హోం ట్యూషన్ చెపుతాము అని, మేము బజాజ్ ఫైనాన్స్ నుండి రికవరీ కి వచ్చినాము అని, అడ్రెస్ వెరిఫికేషన్ అని రకరకాల మాయమాటలు చెబుతూ, వారి మెడలోని బంగారు చైన్ లను లాక్కొని పారి పోయేవారు, సదరు బంగారు ఆభరణాలను అమ్మగా వచ్చిన సొమ్మును వారి జల్సాలకు ఖర్చు చేసేవారు. తిరుపతి నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసుల నిఘా, విసిబుల్ పోలీసింగ్ ను పెంచి, ముమ్మరంగా తనిఖీలు చేస్తుండటంతో, దొంగతనాలు చేయడం కష్టం అని భావించి నర్సీపట్నం, విశాఖపట్నం లో గంజాయిని తక్కువ రేటు కు అమ్ముతారని తెలిసి అక్కడికి వెళ్లి గంజాయి కొనుక్కొన్ని వచ్చి తమిళనాడు రాష్ట్రం, చెన్నై లో గుర్తుతెలియని వ్యక్తులకు అధిక ధరకు అమ్మి డబ్బులు సంపాదించే వారు అని తెలిసిందన్నారు. గతంలో ఏమైనా ఈ విధంగా గంజాయి తెచ్చి అమ్మినారా!!! అనే కోణంలో కూడా సమగ్ర దర్యాప్తు చేస్తున్నామన్నారు.తిరుపతి ఒక పర్యాటక ప్రాంతం కాబట్టి నిత్యం యాత్రికులు వస్తూ ఉంటారు. ఈ యాత్రికుల ముసుగులో పాత నేరస్తులు చేసిన నేరం నుండి తలదాచుకోవడానికి, అదేవిధంగా కొత్త నేరాలు చేయుటకు తిరుపతి పరిసర ప్రాంతాలకు వస్తూ ఉంటారు. కావున అనుమానాస్పదంగా ఎవరైనా తమ ఇంటి దగ్గరకు వస్తే వెంటనే అప్రమత్తమై పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఇంటికి తాళం వేసి బయట ఊర్లకు వెళ్లే ప్రజల ఇళ్లలో ఎలాంటి దొంగతనాలు జరగకూడదనే ఉద్దేశ్యంతో ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ శాఖ వారు సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారనీ, జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎవరైనా ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లేటప్పుడు నందు రిజిస్ట్రేషన్ చేసుకుని చేస్తే, సదరు ఇంటిలో ఇంటి యజమానుల సమక్షంలో పోలీసు వారు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ చేస్తామనీ.. రక్షక్, బ్లూ కోల్ట్స్ సిబ్బంది చేత సదరు ఇంటి పరిసరాల వద్ద పటిష్టమైన గస్తీ ఏర్పాటు చేసి ఎలాంటి దొంగతనాలు జరగకుండా నివారించడం జరుగుతుంది. కావున జిల్లా ప్రజలు సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ఐపిఎస్., విజ్ఞప్తి చేశారు.అనంతరం ఈ కేసులను ఛేదించి దొంగలను పట్టుకోవడంలో ఉత్తమ ప్రతిబను కనపరచిన జిల్లా క్రైమ్ అదనపు ఎస్పి విమలా కుమారి, చంద్రగిరి డిఎస్పి టి.డి.యశ్వంత్, తిరుచానూరు సిఐ శివ ప్రసాద్ రెడ్డి, ఎస్ఐ జగన్నాధ రెడ్డి మరియు సిబ్బంది ఏఎస్ఐ రాఘవయ్య, పిసి లు జాకీర్ హుస్సేన్, ప్రభాకర్, ప్రసాద్, లక్ష్మిప్రసాద్, మునిరత్నం చంద్రగిరి, నాగార్జున, చందు టెక్నికల్ విభాగం వారికి జిల్లా ఎస్పి పి.పరమేశ్వర రెడ్డి ఐపిఎస్.,ప్రశంసా పత్రాలను అందజేసి, అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ క్రైమ్ విమల కుమారి, చంద్రగిరి డిఎస్పి డా.యశ్వంత్, తిరుచానూరు సిఐ శివప్రసాద్, ఎస్ఐలు జగన్నాథ్ రెడ్డి, వెంకటసుబ్బయ్య మరియు తిరుచానూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రాజస్థాన్ ఎన్ ఎఫ్ ప్రతినిధులు

(మొదటి పేజీ తరువాయి)మంగళవారం రామచంద్రపురం మండలంలో కుప్పంబాదు యూనిట్ రాయల చెరువు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను రాజస్థాన్ రాష్ట్ర న్యాచురల్ ఫామింగ్ ప్రతినిధులు 11 మంది సందర్శించి, విధివిధానాలను డిపిఎం వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయంలో పండించే ఏటీఎం, ఏ గ్రేడ్, పిఎండిఎస్ పద్ధతులపై మండల ప్రకృతి వ్యవసాయ కార్యకర్తల సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం పట్టాభి రెడ్డి, మండల టీం లీడర్ విమల, ఎంటి రాగమ్మ, యూనిట్ ఇన్చార్జులు, ఫార్మా సైంటిస్టులు, ఐ సి ఆర్ పి లు రైతులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలం వగళ్లవారిపల్లె కు చెందిన ఎం.వి. రమణారెడ్డికి రూ 65000 ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైయిందని ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి తెలిపారు. సీఎం సహాయ నిధి నగదును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి పిపి మునితుకారం,వైసి ఎంపీపీ రాశీ ప్రసాద్,వైసీపీ మండలాధ్యక్షుడు నాదముని రెడ్డి , ఏవో సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని నెల్లిమంద గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో వైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ కంటి పరీక్షలు, కన్ను ఆపరేషన్లు, కంటి అద్దాల పంపిణీ మరియు అవసరమైన వారికి ఉచితంగానే ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. అదేవిధంగా క్షయ లెప్రసీ గుండెకు సంబంధించిన జబ్బులకు ఉచితంగా మందులను ప్రభుత్వం అందిస్తున్నది అని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యశ్రీ కార్డును ఉపయో గించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మరియు ప్రజా నాయకులు పాల్గొన్నారు.

తిక్కవరంలో బిసి సదస్సు

విశాలాంధ్ర-చిల్లకూరు: తిరుపతి జిల్లా, గూడూరు నియోజకవర్గం, చిల్లకూరు మండలం తిక్కవరంలో బిసి సదస్సు, రాష్ట్ర టిడిపి మహిళా కార్యదర్శి గుండాల లీలావతి, మండల నాయకులు మాజీ యంపిటిసి లు అన్నం మునిశేఖర్ గౌడ్, వల్లిపేడు నాగరాజు, మేకలకుమార్ ల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ యంయల్ ఏ , గూడూరు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి పాశం సునీల్ కుమార్ విచ్చేశారు. లీలావతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడు 2024 సాధారణ ఎన్నికల అనంతరం, జూన్ నెలలో ప్రమాణస్వీకారం చేయడం తధ్యం అన్నారు. మునిశేఖర్ తెలుగుదేశం పార్టీ బిసిలదే అని గర్వంగా ప్రకటించారు. నాగరాజు మాట్లాడుతూ, స్వర్గీయ నందమూరి తారకరామారావు రాజకీయ భిక్షతో యనమల రామక్రిష్ణ , దేవేందర్ గౌడ్, ఎర్రం నాయుడు, అచ్చం నాయుడు, తదితరులు పదవులు అలంకరించారన్నారు..మేకల కుమార్

మాట్లాడుతూ కొండేపాటి గంగాప్రసాద్ , తానంకి నానాజీల నాయక త్వంలో గూడూరు యంయల్ ఏ గా మరోసారి పాశం సునీల్ కుమార్ ను భారీ మెజారిటీ తో గెలిపిస్తామన్నారు. 500మందితో బిసి సదస్సు జరిగింది. బిసిలంతా ఐకమత్యంగా టిడిపి ని అధికారంలోకి తీసుకు వస్తామని, తమ శక్తిని చూపించి ముందుకు పోతామన్నారు.

పాత్రికేయులపై దుర్భాషలాడిన చెవిరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

------ ఏపీయూడబ్ల్యూజే డిమాండ్ ------

విశాలాంధ్ర- తిరుపతి : పాత్రికేయుల పై దుర్భాషలాడి విరుచుకు పడిన చంద్రగిరి ఎమ్మెల్యే చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేంద్ర ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. చంద్రగిరి జర్నలిస్టులను పిలిపించి నాపై వ్యతిరే కంగా వార్తల రాస్తే కాళ్లు చేతులు విరిచేస్తా అని బెదిరించడం సరైనది కాదని అన్నారు. నాపై వ్యతిరేక వార్తలు రాసినా.. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా అట్టివారిని అణిచివేసేందుకు ప్రత్యేకంగా మనుషులను ఏర్పాటు చేస్తున్న ఖబర్దార్ అంటూ జర్నలిస్టులకు హుకుం జారీ చేయడం విడ్డూరం అన్నారు. పాత్రికే యులను బెదిరించి నోరు నొక్కాలని చూడడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు అన్నారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన వ్యాఖ్యలు ఉపసం హరించుకుని క్షమాపణ చెప్పే వరకు ఎమ్మెల్యే కార్యక్రమాలకు పాత్రికేయులు నల్ల బ్యాడ్జీలు ధరించి హాజరు కావాలని పిలుపుని చ్చారు. గతంలో ఇలాంటి వ్యాఖ్యలు చేసిన రాజకీయ నాయకులు కాల గర్భంలో కలిసి పోయారని పేర్కొన్నారు. ఏదైనా ప్రత్యర్థుల పైన రాజకీయ విభేదాలు వుంటే వారు వారు తేల్చుకోవాలని పత్రిక వ్యవస్థ పై పడటం సరైంది కాదని హితవు పలికారు.

పాత్రికేయులంటే నాకు ఎంతో గౌరవం:

చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

"పాత్రికేయులంటే నాకు ఎంతో గౌరవం.. వారిని ఎంతో మంచిగా చూసుకునేది కూడా నేనే.. కరోనా వంటి కష్టం వచ్చినపుడు వారిని కాపాడుకోవడానికి నేను ఎంత శ్రమించానో చంద్రగిరి, తిరుపతిలో పనిచేసే పాత్రికేయుల మనస్సాక్షికి తెలుసు.. చంద్రగిరిలో మీడియా ముసుగు వేసుకున్న ఒక వ్యక్తి ఒక పార్టీకి పీఆర్వోగా పనిచేస్తూ.. వారి దగ్గర జీతం తీసుకుని.. వారు ఇచ్చిన కారులో తిరుగుతూ ప్రతి రోజూ నాపై సోషల్ మీడియా వేదికగా వ్యక్తిగత విమర్శలు చేస్తుం డటం నా మనసుకు బాధ కలిగించింది . అయినా సరే నేను అతన్ని నేరుగా అడగలేదు. మూడు రోజుల క్రితం నా ఇంటికి ఇళ్ల స్థలాల కోసం వచ్చిన కొందరు పాత్రికేయ మిత్రులతో కలిసి ఆప్యాయంగా మాట్లాడుతూ మీరు అందరూ బాగున్నారు.. ఒక వ్యక్తి మాత్రం అతను పనిచేసే టీవీ చానెల్ లో ఏ వార్త అయినా పెట్టు కోమను.. సోషల్ మీడియాలో ప్రతి రోజూ వ్యక్తిత్వాన్ని కించ పరిచేలా పోస్ట్ లు పెడుతుడటం మంచి పద్ధతి కాదు . అతనికి మీరు అయినా చెప్పండని మా ఇంటికి వచ్చిన పాత్రికేయ మిత్రులతో అనడం వాస్తవం. ఒక పార్టీకి పీఆర్వోగా పనిచేస్తూ జర్నలిస్టుగా చలామని అవుతున్న వ్యక్తి మాటలు గుడ్డిగా నమ్మడం విచక్షణ కలిగిన మీకు బావ్యం కాదు. మీడియాలో నిష్పక్షపాతంగా అతను పనిచేస్తున్నట్లు చంద్రగిరిలో పనిచేసే మీడియా మిత్రుల్లో ఒక్కరు చెప్పినా సరే మీ మాటకు కట్టుబడతాను. నిజం చెబుతున్నా పాత్రికేయుల పట్ల తప్పుగా ఆలోచించడం, తక్కువగా చూడటం నాకు చేతకాదు. ఇకనైనా వాస్తవాలు తెలుసుకుని స్పందిస్తే బాగుంటుందని విజ్ఞప్తి చేస్తున్నా." అంటూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు మంగళవారం నాడు మండల కేంద్రం బస్టాండ్ కూడలిలో తెలుగుదేశం నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ థామస్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపించి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు ఈ జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలన కొనసాగిస్తున్నారని ప్రకృతి సంపదను నాశనం చేయడమే వైసిపి ప్రభుత్వం లక్ష్యమని ఆయన అన్నారు టిడిపి అధికారంలోకి వస్తేనే ఈ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని యువతకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు స్వామి దాస్ దేవ సుందరం జయశంకర్ నాయుడు శ్రీధర్ యాదవ్ వెంకటేష్ చిదంబరం తదితరులు పాల్గొన్నారు

పులిచెర్లలో నారా లోకే జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర పులిచెర్ల-కల్లూరు:-పులిచెర్ల మండలంలో నారా లోకే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా టిడిపి నాయకుడు అశ్రుఫ్ మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ పథకాలతో సస్యశ్యామలంగా ఉంటారని అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా పిల్లలకు స్వీట్లు పంచిపెట్టారు. ఆయన రాష్ట్రానికి మరెన్నో సేవలందించి ఉన్నత స్థానం ఉండాలని అన్నారు. టిడిపి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉపాధ్యక్షుడు ఇనాయ్ తుల్లా

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలం కొత్తపేటకు చెందిన ఇనాయ్ తుల్లా మంగళవారం టిడిపి జాతీయ ఉపాధ్యక్షుడు నారా లోకేష్ ను మంగళగిరిలోని ఆయన నివాసంలో కలిసి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు.

తెదేపా వీరాభిమానికి పులివర్తి సుధా రెడ్డి నివాళి

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలో మంగళవారం మృతి చెందిన తెలుగుదేశం పార్టీ వీరాభిమానికి చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి నివాళులర్పించారు. మండ లంలోని ఇరంగారి పల్లి గ్రామపంచాయతీ పాలినేని వారి పల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ వీరాభిమాని సొంపల్లి నవీన్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న సుధా రెడ్డి నవీన్ నివాసానికి వెళ్లి అతని పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

భూములు కోల్పోయిన దళితులకు న్యాయం జరగాలి

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలోని ఉప్పరపల్లి గ్రామపంచా యతీ రామిరెడ్డి గారి ఇల్లు వద్ద ఏర్పాటుచేసిన జగనన్న కాలనీ వలన భూ ములు కోల్పోయిన దళితులకు న్యాయం జరగాలని ఉప్పరపల్లి గ్రామపం చాయతీ అగ్రహారం హరిజనవాడకు చెందిన దళితులు కోరుతున్నారు. ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న తమ భూమలను జగనన్న కాలనీ ఏర్పాటు చేయాలని బలవంతంగా లాక్కున్నారన్నారు. వాటికి ప్రత్యా మ్నాయంగా భూములు ఇస్తామని అప్పుడు మాట చెప్పారని అయితే ప్రస్తుతం ఆ భూములకు బదులు ఒక్కొక్కరికి మూడు సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని దానికి ఒప్పుకోవాలని తమపై ఒత్తిడి తీసుకువస్తున్నారని తెలి పారు. మంగళవారం తమ గ్రామంలోకి వచ్చిన రెవిన్యూ సిబ్బందికి తమ వద్ద ఎంత భూమి లాక్కున్నారో అంతే భూమిని తమకు ఇవ్వాలని మూడు సెంట్లు ఇస్తే ఒప్పుకునేది లేదని తేగేసి చెప్పామన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ ఉన్నతాధికారులు తమ బాధను అర్థం చేసుకొని తమకు తగినభూములు కేటాయించాలని కోరుతున్నారు.

డాక్టర్ థామస్ ను ఘనంగాసన్మానించిన

టిడిపి నాయకుడు మోహన్ దంపతులు

విశాలాంధ్ర - కార్వేటినగరం : గంగాధర నెల్లూరు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ను మాజీ ఎంపీటీసీ మాదాని మోహన్ ధనలక్ష్మి దంపతులు మంగళవారం తన స్వగృహంలో సాలువుల కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో డాక్టర్ థామస్ విజయం సాధిస్తారని పేర్కొన్నారు. ఈయన వెంట మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా య యాదవ్, బీసీ సంఘ అధ్యక్షులు రవి యాదవ్, జిల్లా రైతు సంఘ అధ్యక్షులు నాగేశ్వర రాజు, ఏ ముకుంద, చందాని, శ్రీధర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ జయంతి

విశాలాంధ్ర - కార్వేటినగరం : భారత స్వాతంత్ర్య పోరాట యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి,పరాక్రమ దివస్ ను సోమవారం డి.ఎం.పురం ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.హెచ్.ఎం కేశవులు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆజాద్ హింద్ ఫౌజ్ దళపతి సుభాష్ చంద్రబోస్ నేతాజీగా ధీశాలి గా మారిన క్రమాన్ని బ్రిటీష్ వారికి సింహ స్వప్నం గా నిలిచి ఉద్యమాన్ని నడిపిన విధాన్ని విద్యార్థులకు వివరిం చారు.పాఠశాల ఆవరణలో నేతాజీ అక్షరక్రమాన్ని పూలతో అమర్చి ఘనంగా నివాళి అర్పించారు.కార్యక్రమంలో హెచ్.ఎం కేశవులు ఉపాధ్యాయులు సుబ్రమణ్య రెడ్డి,హరిత, సరస్వతి, మాలతి ,వెంకటరమణయ్య , ఢిల్లీ బాబు,చిన్నయ్య చెట్టి,రాములు,వ్యాయామ ఉపాధ్యా యుల తిరుమల రాజు,రంజిత్ కుమార్ మరియు గ్రామస్థులు యుగంధర్,భువనేశ్వరి,బాలాజీ ,విద్యార్థులు పాల్గొన్నారు.

60 అనుమానిత లెప్రసీ వ్యాధి కేసులు నిర్ధారణ

విశాలాంధ్ర - సదుం : సదుం మండల పరిధిలోని అన్ని పంచాయతీలలో డిసెంబర్ నెల 29 వ తేదీ నుండి జనవరినెల 12 వరకు మండల స్థాయి లో ఇంటింటా లెప్రసి కేసుల కొరకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు.అందులో భాగంగా 60 అనుమానిత కేసులను మంగళవారం సదుంలోని కమ్యూనిటీ వైద్యశాలలో డాక్టర్ గిరేశ అధ్వర్యంలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.వీరిలో 4 కేసులను గుర్తించారు. వీరికి 6 నెలల పాటు ఉచితం గా మందులు ఇవ్వడం జరుగుతుందని లెప్రసి వ్యాధి పూర్తిగా నయం అవుతుందని ,ఎవ్వరికీ ఏ అనుమానం అవసరంలేదని, డివిజనల్ పారామెడికల్ ఆఫీసర్ దేవదాసు చెప్పారు.ఎవ్వరికీ ఎటువంటి స్పర్శ లేని మచ్చలు వున్న ప్రభుత్వ హాస్పిటల్ యందు వైద్యులను సంప్రదించాలన్నారు .కార్యక్రమం లో ఆరోగ్య పర్యవేక్షక సిబ్బంది.ఉదయ్ భాస్కర్,నీలకంఠ,కమ్యూనిటీ ఆరోగ్య అధికారి మనీషా, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోని శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళ వారం ఉదయం అభిషేకాలు నిర్వహించారుఅనంతరం ప్రత్యేక పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.ఈ సందర్భంగా వివిధగ్రామాల నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబళ్ళు తీర్చుకున్నారు.భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కే ప్రసాద్,ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి,కార్యదర్శి చంద్రశేఖర్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చంద్రగిరి: రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి నారా లోకేష్ 41వ జన్మదిన వేడుకలను తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువగళం సృష్టికర్త నారా లోకేష్ భావితరాలకు ముఖ్య మంత్రిగా అభివర్ణించారు. నారా లోకేష్ జన్మదినం జరుపుకోవడం తమకెంతో ఆనందదాయకంగా ఉందని పార్టీ శ్రేణులు అన్నారు. చంద్రగిరి బస్టాండ్ కూడలిలో షామియానా వేసి భారీ కేక్ కట్ చేసి నాయకులు అభిమానులు ప్రజలకు పంచిపెట్టి ఆనందోత్సాహాల మధ్య పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. నారా లోకేష్ పాదయాత్రను సాహస యాత్రగా అభివర్ణించారు. రానున్న సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయఢంకా మోగించటానికి లోకేష్ పాదయాత్ర ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ బాషా, జడ్పిటిసి మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి, బాపనపట్టు అమ్ములు, నాయకులు ఈశ్వర వాక శివ కోటేశ్వర్ రెడ్డి, సింగుసుధా, లంకెల లలిత, సక్కూరు ధనుంజయ రెడ్డి, రాకేష్ చౌదరి, నాగరాజ నాయుడు, తెలుగు యువత రాజుల గారి వినోద్ రెడ్డి, కాపు వీధి సునీల్,మోహన్ రెడ్డి,సుబ్బమ్మ ఇసురుపాటి శంకర్, బొబ్బలక్ష్మి గిరినాయుడు,పాలెం మనోహర్, మండల మైనారిటీ అధ్యక్షులు మస్తాన్, రేణుక, గిరిధర్ రెడ్డి, ఆకుల ప్రభాకర్ నాయుడు సునీల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలో తెలుగు దేశం పార్టీ నాయకులు మంగళవారం శ్రీ నారా లోకేష్ 41వ జన్మదిన వేడుకలను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యం సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,బజారు లో స్వీటులు పంచి ఘనంగా జన్మదిన వేడుకలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మేదర కార్పొరేషన్ మాజీ చైర్మన్ సుందరయ్య,ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కన్నయ్య నాయుడు, తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి సుధాకర్ నాయుడు, రైతు కార్యదర్శి భాస్కర్ యాదవ్ ,నియోజకవర్గ నాయి బ్రాహ్మణ అధ్యక్షులు వెంకటాచలం, మండల సీనియర్ నాయకులు,గ్రామ కమిటీ అధ్యక్షులు,యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, మాజీ సర్పంచులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

యస్వీయూ ఓఆర్ఐలో

రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ జయంతి సభ

విశాలాంధ్ర - తిరుపతి : అన్నమాచార్యుల సంకీర్తనలను స్వరపరచిన సంగీత ఖని, ప్రముఖ పరిశోధకులు స్వర్గీయ రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ 131 జయంతిని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్య పరిశోధన సంస్థలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సంచాలకులు డా.పి సి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1950- 57 మధ్య ప్రాచ్య పరిశోధన సంస్థలో రాళ్లపల్లి వారు పని చేస్తూ అన్నమయ్య సంకీర్తనలకు రాగ, తాళ నిర్దేశం చేశారని ,సారస్వతాలోకం వంటి గొప్ప విమర్శ గ్రంథాలను రాశారని, రేడియోకు "ఆకాశవాణి" నామకరణం చేశారని, యస్వీయూ వారికి గౌరవ డాక్టరేట్ ఇచ్చిందని తెలిపారు.ఈ సమావేశంలో సంస్థలో డా.వెంకటేష్, డా.రాజశేఖర్ , డా.విజయ్ కుమార్ రెడ్డి, చంద్రశేఖర్ , సిద్ధయ్య, పరిశోధకులు యోగీశ్వరరావు, సంతోష్,నర్సిరెడ్డి,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర - చిత్తూరు : గంగవరం మండలంలోని చిన్నూరు సమీపంలో ఉన్న మానసిక వికలాంగులకు లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా మండలంలోని తెలుగు దేశం పార్టీ నాయకులు మంగళవారం పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ లోకేష్ బాబు ఆరోగ్యంతో వందేళ్ళు ప్రజలకు సేవచేయాలని భగవంతుని కోరుకొన్నామన్నారు. కార్యక్రమంలో రవి, శివరామి రెడ్డిఆనంద్,గోపి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రామ నామస్మరణలతో

మారుమోగిన చంద్రగిరి

విశాలాంధ్ర - చంద్రగిరి: అయోధ్యలో 500 సంవత్సరాల సుదీర్ఘం అనంతరం సోమవారం రామ్ లల్లా ప్రాణప్రతిష్ట సందర్భంగా జైశ్రీరామ్ నామస్మరణలతో చంద్రగిరి పట్టణం మారు మోగింది. హిందూ సాంప్రదాయాలకు ప్రతీక అయిన బ్లూమింగ్ బడ్స్ పాఠశాల అధినేత హితేంద్రనాథ్ రెడ్డి పాఠశాల పిల్లలతో కాషాయ జెండాలతో హిందువుల ఆరాధ్య దైవం శ్రీరామ చంద్రుడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం విద్యార్థులను పురవీధుల్లో ఊరేగిస్తూ దైవ భక్తిని చాటారు. బస్టాండ్ కూడలిలో శ్రీరాముడి భారీ కటౌట్ చుట్టూ చేరి జైశ్రీరామ్ నామస్మరణలు చేసి అనంతరం కోదండరామ స్వామిని దర్శించుకుని దర్శనం చేసుకొన్నారు. నగరవీధులన్నీ చిన్నారి విద్యార్థులు చేతపట్టిన కాషాయ జెండాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముందుగా మైక్ సెట్ ల జైశ్రీరామ్ నామ స్మరణలతో కూడిన వాహనాలు, వెనక విద్యార్థులు పురవీధుల్లో ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా హితేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు దైవచింతన కార్యక్రమాలు నిర్వహించి వారిలో దేవునిపై భక్తిని నింపి చెడు మార్గాల వైపు మళ్ల కుండా చేయడమే తమ పాఠశాల ప్రత్యేకత అన్నారు. హిందువుల ఆరాధ్య దైవం శ్రీరామచంద్రుని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా విద్యార్థులు భక్తి భావంతో నిర్వహించిన ర్యాలీని స్థానిక ప్రజలు పొగడ్తలతో ముంచెత్తారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు చెడు మార్గంలో పయనించకుండా రాముడు మార్గమే శరణ్యంగా భావించి అన్ని రంగాలలో శ్రీరామచంద్రుని ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు హితేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వెంకటగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం

విశాలాంధ్ర- తిరుపతి : డక్కిలి మండలం ఎమ్మార్వో ఆఫీస్ పరిధిలో సహాయక పొదుపు సంఘం సమావేశము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆసరా పథకం ద్వారా అందించే చెక్కు. ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్,తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా పొదుపు సంఘాలకు చెక్కును అందించడం జరిగింది .అనంతరం సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పొదుపు మహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి చెప్పిన విధంగానే సుమారు78.98 లక్ష స్వయం సహాయక సంఘాలోని సుమారు 78.94 లక్షల మంది అక్క చెల్లెమ్మల ఖాతాలో వైయస్సార్ ఆసరా పథకం ద్వారా జమవుతుందని వివరించినారు. చెప్పాడు అంటే చేసి చూపించే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు మరియు ఆనం రామనారాయణ రెడ్డి వల్లనే వెంకటగిరి నియోజవర్గం అభివృద్ధి కుంటుపడిందని అందువలన అతనిని తొలగించి నన్ను సమన్వయకర్తగా నియమించి న్నారు అని జగన్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు కడప గడప తిరిగి మీ సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కారం చేసిన్నాను, నావల్ల పరిష్కారం కానీ వాటిని పై స్థాయి తీసుకుని వెళ్లి పరిష్కారం చేసిన నని చెప్పినారు.వెంకటగిరి నియోజకవర్గానికి అభ్యర్థిగా పోటీ చేసేది నేనేనని మీరందరూ నన్ను గెలిపించి మీకు సేవ చేసుకునే భాగ్యం నాకు కల్పించాలని చెప్పినారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పొదుపు సంఘాల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం ఖూనీ

టీడీపీ కార్యకర్తల సొంత ఇళ్లకు వేసుకున్న వాల్ పోస్టర్స్ తొలగింపు
సమాచారం లేకుండా ఎలా తొలగిస్తారని పంచాయితీ కార్యాలయం ఎదుట నిరసన
లైవ్ లో అడ్డంగా దొరికిపోయిన సెక్రటరీ
చెవిరెడ్డి పోస్టర్స్ చూపించి ఇవి ఎందుకు తొలగించలేదని ప్రశ్నించిన జర్నలిస్టు - జర్నలిస్టు పై దాడికి యత్నం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :చంద్రగిరిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కాకుండా చెవిరెడ్డి సొంత రాజ్యాంగం నడుస్తోందని, వికృత చేష్టలు,వింత ఆలోచనలతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు,చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి ఆరోపించారు.తిరుపతి రూరల్ మండలం, మంగళం పంచాయితీలో మంగళవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా పులివర్తి నాని చిత్రాలతో ఉన్న పోస్టర్స్ ను కార్యకర్తలు సొంత ఇళ్లకు వేసుకు న్నారు. దీంతో పంచాయితీ అధికారులు ఎలాంటి ముందస్తు సమా చారం ఇవ్వకుండా వాటిని తొలగించారు.సమాచారం అందుకున్న పులివర్తి సుధారెడ్డి పంచాయితీ కార్యాలయంకు చేరుకుని ఎందుకు తొలగించారో చెప్పాలని డిమాండ్ చేశారు. అక్కడే బైఠాయించి నిర సన తెలిపారు. సుమారు 2గంటల పాటు అక్కడ ఉద్రిక్త వాతా వరణం నెలకొంది.అధికార పార్టీకి ఒక న్యాయం, ప్రతిపక్ష పార్టీలకు మరో న్యాయమా అంటూ పులివర్తి సుధారెడ్డి నిలదీశారు.కనీసం సీఎం కు గౌరవం కూడా ఇవ్వకుండా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేరుతో నియోజకవర్గ వ్యాప్తంగా సిమెంట్ బల్లలు వేసుకున్న పట్టించుకోని అధికారులు తెలుగుదేశం పార్టీ పోస్టర్స్,బ్యానర్లు కనిపిస్తే తొలగించడం ఏమిటని ప్రశ్నించారు.ఎందుకు తొలగించారో రిటర్న్ గా తెలియజేస్తే నిరసన విరమిస్తానని ఆమె భీష్మించుకు న్నారు. తర్జన భర్జనలు పడిన అధికారులు చివరకు రిటర్న్ గా తెలియజేశారు.దానికి జీవో కాఫీ జత చేయాలని ఆమె కోరడంతో అధికారులు తలలు పట్టుకున్నారు.మరో గంట పాటు ఆలస్యం చేసి చివరకు జీవో కాఫీని ఇవ్వడంతో ఆమె నిరసన విరమించారు. లైవ్ లో అడ్డంగా దొరికి పోయిన సెక్రటరీ.. ఓ ప్రముఖ జర్నలిస్టు పంచాయితీ సెక్రటరీ ఇచ్చిన జీవో కాఫీ లోని అంశాలను ప్రస్తావిస్తూ పంచాయితీ కార్యాల యం ఎదుట చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఫోటోను చూపిస్తూ ఈ జీవో వాళ్లకు వర్తించదా అన్ని ప్రశ్నించారు.దీంతో కొందరు వైసీపీ నాయ కులు జర్నలిస్టు పై దాడికి తెగబడ్డారు.పోలీసులు అడ్డుకోవడంతో సమస్య సద్దుమణిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - బాలాయపల్లి : మండలకేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రావి మస్తాన్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కోసి సంబరాలు జరుపుకున్నారు. తన అభిమాన నాయకుడు జన్మదిన వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహం తో జరుపుకున్నారు.నారా లోకేష్ బాబు జీవితంలో ఎప్పుడు ఆరోగ్యంగా, ఆనదంగా మంచి ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలాయపల్లి మండల క్లస్టర్ ఇంచార్జి రాయి సత్యం నాయుడు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కూను శ్రీహరి, యూనిట్ ఇంచార్జి తాళ్లూరి ప్రసాద్ నాయుడు, సి వెంకట కృష్ణమ నాయుడు,పులకంటి మురళి, బాబు రెడ్డి,వల్లెపు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్మోహన్‌కు పాలాభిషేకం

విశాలాంధ్ర -తిరుపతి : వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని సహాయక సంఘాల సమావేశము భవనంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆసరా పథకం ద్వారా అందించే చెక్కు. ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్,తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా పొదుపు సంఘాలకు చెక్కును అందించడం జరిగింది. అనంతరం సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పొదుపు మహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి చెప్పిన విధంగానే సుమారు78.98 లక్ష స్వయం సహాయక సంఘాలోని సుమారు 78.94 లక్షల మంది అక్క చెల్లెమ్మల ఖాతాలో వైయస్సార్ ఆసరా పథకం ద్వారా జమవుతుందని వివరించినారు. చెప్పాడు అంటే చేసి చూపించే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, పొదుపు సంఘాల అధికారులు పాల్గొన్నారు

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - కార్వేటినగరం: రాష్ట్రీయ సేవా సమితి(రాస్) మహిళా పొదుపు సంఘ సభ్యుల సౌకర్యార్థం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని డీఎం పురం సర్పంచ్ తులసి అన్నారు. మంగళవారం రాస్ ఆధ్వర్యంలో డీఎం పురం ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో టాటా ట్రస్టు ఆస్పత్రి ఆధ్వర్యంలో బీపీ, షుగరు, హైపటైటిస్, నోరు, రొమ్ము, గర్భసంచి వంటి ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అచే విధంగా క్యాన్సర్పై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు వైద్య సౌకర్యాలు కల్పిస్తున్న రాస్ సేవలు అభినందనీయమని కొనియాడారు. అలాగే మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందించి మహిళలకు సముచిత స్థానాన్ని కల్పించిన రాస్ యాజమాన్యానికి కృతజ్ఞతలు. తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ధనశేఖర్యాదవ, టాటా ట్రస్టు డాక్టర్ వెంకయ్యబాబు, రెడ్డికుమారి, అర్చన, వినత, రాస్ కోఆర్డినేటర్ హేమంత్, సిబ్బంది ప్రకాష్ పలువురు పాల్గొన్నారు.

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - తిరుపతి: వెంకటగిరి పట్టణము, పాత ఆఫీస్ వద్ద నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఇంచార్జీవర్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆదేశానుసారం రాష్ట్ర యువత కార్యదర్శి కెవికె ప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఐటి, పంచాయతీ రాజ్ శాఖ మాజీ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ శ్రేణులు, జనసేన పార్టీ శ్రేణులు, తిరుపతి పార్లమెంట్ కమిటీ, అనుబంధ కమిటీ సభ్యులు, రాష్ట్ర అనుబంధ కమిటీ సభ్యులు, పట్టణ, రూరల్ మండల కమిటీలు, నియోజకవర్గ అనుబంధ కమిటీలు, పట్టణ, రూరల్ అనుబంధ కమిటీలు తెలుగుయువత, సభ్యుల సమక్షంలో సంబరాలు నిర్వహించడం జరిగింది. అనంతరం కురుగొండ్ల రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం జరిగింది.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చిత్తూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆపార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా జరుపుకు న్నారు ఈ సందర్భంగా మాజీ ఎంఎల్సీ గౌనివారి శ్రీనివాసులు మరియు తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామి ల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు అనంతరం వైయస్సార్ సర్కిల్ నుండి ప్రధాన రహదారి గుండా నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రోగులకు బ్రెడ్ మరియు పండ్లు పంపిణీ చేసిన అనంతరం పార్టీ కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు ఆంజనేయ రెడ్డి, సీతాపతి, రామకృష్ణప్ప, చలపతి, పత్ర, నారాయణాచారి, చిన్నికృష్ణ , నియాజ్ అహ్మద్, (నియ్యు) విజయ్ కుమార్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, బాలు, ఆదిల్ బాషా, వెంకట రమణ, వెంకటాచలం, సురేష్, మరియు తెదేపానాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వృద్ధశ్రమంలో లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా మంగళవారం వృద్ధశ్రమంలో జిడి నెల్లూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి వృద్ధులకు తినిపించారు. ఈ సందర్భంగా థామస్ మాట్లాడుతూ 2024లో జరిగే ఎన్నికలల్లో టీడీపీ, జనసేన కూటమి విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు, లోకేష్ బాబు వర్ధిల్లాలి అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలం పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, కార్యదర్శి రాజేంద్ర రెడ్డి,జిల్లా రైతుసంఘం అధ్యక్షులు నాగేశ్వరరాజు, బిసి సంఘం అధ్యక్షులు రావియాదవ్, టిడిపి నాయకులు వాసుదేవ రెడ్డి, రుక్మబాబు, నిధి,మనోవా, మోహన్, ప్రసాద్, సందని, సోమశేఖర్ యాదవ్, జయచంద్ర, సోము, మునికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రంగుంట స్మశాన భూమిని సర్వే చేసి చూపండి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు తహశీల్దార్ జె. పరమేశ్వర్ తదుకు గ్రామ పంచాయతీ, చెందిన రంగుంట యానాది కాలనీ ప్రజలు,స్మశానం సర్వేలు గురించి, అర్జీ ఇవ్వడం జరిగి ంది.ఈ కార్యక్రమంలో దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య మాట్లాడుతూ, రంగుంట యానాదులు గత డెబ్బై సంవత్సరాలుగా తదుకు లెక్క దాకలలో యానాది కాలానికి ఉత్తరం భాగము నందు,గత డెబ్బై సంవత్సరాలుగా స్మశానం అనుభవం కలదు.కొంత మంది భూ కబ్జా దారులు యానాదులను భయాందోళనకు గురి చేస్తూ,స్థలం ఎక్కడో చూసుకోండి అని,ఇక్కడ మాత్రం స్మశానం వేయకూడదని, బెదిరిస్తున్నారు.ఈ సమస్య పైన తహశీల్దారు పరమేశ్వర్ స్పందించి,తక్షణమే రంగుంట యానదులకు సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసి,న్యాయం చేస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రంగుంట యానాదులు వి.సుశీల, టి.గిరి,వి. బాలయ్య,టి . కన్నెమ్మ,టి.నాగరాజు,టి.అశోక్,టి.నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

కోడి పందాల స్థావరాలపై పోలీసులు దాడులు - పలువురు అరెస్ట్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలో పార్లపల్లి గ్రామం పంట పొలాల కోడిపందాలు జరుగుతున్న సమాచారం పోలీసులకు అందడంతో ఎస్సై వెంకట నరసింహ ఆదేశాల మేరకు కోడిపందాల స్థావ రాలపై మంగళవారం పక్కా సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. కోడిపందాలు నిర్వహించిన పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. మరి కొందరు పందెం రాయుళ్లు పరారయ్యారు. వెంటనే పోలీసులు వారిని వెంబడించి గ్రామంలో నలుగురు వ్యక్తులు రెండు కోళ్లు, 1500 రూనగదు వారి వద్ద స్వాధీనం చేసుకుని.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఈ దాడులలో పోలీస్ శరత్, నమోరంగా, నరేష్,తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో యన్టీఆర్ అన్నా కాంటీన్

విశాలాంధ్ర- గుడిపాల :చిత్తూరు నియోజకవర్గం గుడిపాల మండలం ఎన్టీ ఆర్ అన్న క్యాంటీన్ ఈరోజు 183వ రోజు మండల పార్టీ అధ్యక్షులు శ్రీ సుబ్రహ్మణ్యం నాయుడు గారి ఆధ్వర్యంలో బెంగళూరు వాస్తవ్యులు రవి నాయుడు వారిచే భోజనం వితరణ నిర్వహించడం జరిగింది, టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు సందర్భంగా అన్నా క్యాంటీన్లో కేక్ కట్ చేసి అందరికీ కేకులు స్వీట్లు పంచారు,ఇందులో పాల్గొన్న నాయకులు సుబ్రహ్మణ్యం నాయుడు, మాజీ సర్పంచ్ రవి నాయుడు , కార్యదర్శి కిట్టు , శివారెడ్డి, జై చంద్ర నాయుడు, తదితరులు పాల్గొన్నారు, పేదవాడి ఆకలి తీర్చడానికై యన్టీఆర్ అన్నా కాంటీన్ మరియు తెదేపా నాయకులూ కార్య కర్తలు దాతలు ముందుకు రావడంతో ప్రజలలో పేదవాడి ఆకలి తీర్చి విశేష ఆదరణపొందుతూ మన్ననలను పొందుతూ ఉన్నది.

అంగన్వాడీల సంబరాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రభుత్వంతో సోమవారం రాత్రి జరిగిన చర్చలు సఫలమైన నేపథ్యంలో అంగన్వాడీల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. శ్రీకాళహస్తి ఐసీడీఎస్ కార్యాలయం వద్ద మంగళవారం అంగన్వాడీలు సమ్మెను విరమించి సంబరాలు చేసుకున్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. సీఐటీయూ అనుబంధ అంగన్వాడీ నాయకురాలు రేవతి మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లన్నిటినీ పరిష్కరించేందుకు ప్రభుత్వం ఒప్పుకోవడం హర్షణీయమన్నారు. ముఖ్యంగా అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయడం, జీవిత బీమా గ్రాట్యుటీ సౌకర్యం కల్పించడం, మినీలను రెగ్యులర్ చేస్తామని హామీ ఇవ్వడం గొప్ప పరిణామమన్నారు. అదేవిధంగా అంగన్వాడీల వేతనాలు పెంపు అంశంపై మరో రెండు, మూడు రోజుల్లోనే స్పష్టమైన హామీతోపాటు, అధికారక ప్రకటన కూడా వెల్లడిస్తామంటూ ప్రభుత్వం ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం నుంచి సానుకూలమైన స్పందన రావడంతో అంగన్వాడీలు సమ్మెను విరమించి విధుల్లోకి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, గంధం మణి, వెంకటేష్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పురపాలక సంఘ ఉన్నత పాఠశాల నందు నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి ఉత్సవాలు ఘనంగా జరిగింది. స్థానిక ఏపీజే అబ్దుల్ కలామ్ స్కౌట్ ట్రూప్ విద్యార్థులు చిత్రపటం వద్ద నివాళు లర్పించడం జరిగినది. డిస్ట్రిక్ అసిస్టెంట్ కమిషనర్ పార్వతి యూత్ ఛైర్మన్ షేక్ అజారుద్దీన్ పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది. ఈ సందర్భంగా స్కౌట్ మాస్టర్ యోగానంద సుభాష్ చంద్రబోస్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ లీడర్లు నితిన్. మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి పట్టణంలో వియ్యంపల్లిలోని ప్రభుత్వ పాఠశాల నందు శ్రీకాళహస్తి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు యువ నాయకుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలను మం గళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పలకలు, బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ విద్యార్థి విభాగం తెలుగు నాడు విద్యా ర్థి సమైఖ్య (టిఎన్ఎస్ఎఫ్) అధ్యక్షుడు కోబాకు లక్ష్మణ్, పసల రామకృష్ణ , కయ్యూరి సాయి చరణ్, కయ్యూరి నూతన తేజ, వెంకయ్య బాబు, తోట.దినేష్, కయ్యూరి సాయి కిరణ్, భాను, సాగర్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శక పాలన అందిస్తా

-బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తనను శాసనసభ్యునిగా గెలిపిస్తే శ్రీకాళహస్తిలో పారదర్శక పాలన అందిస్తానని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెప్పారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మొదట ఎన్టీఆర్ భవన్ లో కేక్ కట్ చేశారు. నారా లోకేష్ ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నారు. నారా లోకేష్ జన్మదినం పురస్కరించుకుని ప్రత్యేక ప్రతిభావంతులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ చేశారు. అనంతరం బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో తనను శాసనస భ్యులుగా గెలిపిస్తే శ్రీకాళహస్తిని అభివృద్ధి బాటలో తీసుకెళతా మన్నారు. మూతపడిన స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను తిరిగి ప్రారంభి స్తామన్నారు. శ్రీకాళహస్తి ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్య అభ్యసిం చడానికి ఈ కళాశాలకు పూర్వవైభవం తెస్తామన్నారు. శ్రీకాళహస్తిలో ఇంజనీరింగ్ తో పాటు మెడికల్ కళాశాల కూడా ఏర్పాటు చేయాలన్నది తన లక్ష్యమన్నారు. తెలుగుదేశం పార్టీ అధికా రంలోకి వస్తే ఈ కల నెరవేర్చుకుంటానని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెప్పారు. ఇక శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఆలయంలో దళారీ వ్యవస్థకు చరమగీతం పాడతా మన్నారు. దేవుడి సొమ్ము వృథా కాకుండా కాపాడుతా మన్నారు. శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రి ముక్కంటి ఆలయానికి అనుసంధానం చేసి అభివృద్ధి చేస్తామన్నారు. పేద రోగులకు కార్పొరేటు స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తామన్నారు. అర్హులైన పేదలందరికీ టిడ్కో ఇళ్లను పంపిణీ చేస్తామని సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. అదేవిధంగా పేదలందరికీ పక్కా గృహాలు నిర్మించి ఇస్తామన్నారు. ప్రత్యేక ప్రతిభావంతుల కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇక పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో రౌడీయిజం లేకుండా చేస్తామన్నారు. శ్రీకాళహస్తిలో ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జీవించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు ఆయన నారా లోకేష్ గురించి మాట్లాడుతూ... చిత్తూరు జిల్లాలో ప్రారంభించిన యువగళం పాదయాత్ర 4వేల కిలోమీటర్ల దూరం చేరుతుందా అని మొదట్లో లోకేష్ సందేహం వ్యక్తం చేశారని... అయితే కొన్ని రోజుల వ్యవధిలోనే అది సాధ్యమని ఆయన నిరూపించారన్నారు. యువగళం పాదయాత్ర తరువాత నారా లోకేష్ రాజకీయంగా బాగా రాటు దేలిపోయారన్నారు. గతంలో ఆయ న్ను వైసీపీ నేతలు పప్పు అనే వారని... అయితే నేడు నారా లోకేష్ నిప్పుగా మారాడని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెప్పారు. భవిష్యత్తులో నారా లోకేష్ ను ముఖ్యమంత్రిగా చేయాలన్నదే తన ఆశయం అన్నారు.యువగళం పాదయాత్ర సందర్భంగా భవిష్యత్తులో శ్రీకాళహస్తి ప్రాంతాన్ని ఎలా అభివృద్ధి చేయాలో చర్చించారన్నారు. ఆ ప్రణాళిక ప్రకారం తాము ముందుకు పోతామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు బొజ్జల రిషితారెడ్డి, విజయకుమార్, చెంచయ్యనాయుడు, దశరథాచారి, షాకీరాలీ, చక్రాల ఉష, రావిళ్ల మునిరాజానాయుడు, కాసరం రమేష్, అస్మత్, గుర్రప్ప శెట్టి, గాలి మురళినాయుడు, బషీర్, సుబ్బయ్య, వజ్రం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మంగళవారం శ్రీకాళహస్తిలో ఆ పార్టీ తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళ అధ్యక్షురాలు చక్రాల ఉష ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, బొజ్జల రిషితారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మొదట శ్రీకాళహస్తి పట్టణంలోని పెండ్లిమండపం వద్ద వందలాది మందికి అన్నదానం చేశారు. అనంతరం అంబలిస్వామి ఆశ్రమంలో ప్రత్యేక పూజలు చేయడంతో పాటు సాధువులకు అన్నదానం చేశారు. ఇక తొట్టంబేడు మండలం శివనాథపురం వద్ద అమ్మ ఆశ్రమంలో వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. అదేవి ధంగా వారికి పండ్లు, మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా బొజ్జల రిషితారెడ్డి, చక్రాల ఉష మాట్లాడుతూ... నారా లోకేష్ ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవడానికి పెద్దలందరూ ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల సమస్యలు అన్నీ తీరిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు రేణుక దేవి, సుమతి, అనిత, రమాదేవి, దుర్గా, ఊహ, జయశ్రీ, తులసి, ద్రాక్షాయిణి, రత్న, కుమారి, చంద్రమ్మ, అనూష, అమ్ములు, సరోజమ్మ, అమరావతమ్మ తదితరులు పాల్గొన్నారు.

వెలంపాడులో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మంగళవారం శ్రీకాళహస్తి మండలం వెలంపాడులో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. నారా లోకేష్ ఇలాంటి జన్మదినం వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు కోరుకున్నారు. నారా లోకేష్ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ నేతలు మోటుపల్లి అమర్నాథ్, వల్లూరు భక్తవత్సలం నాయుడు, బెజవాడ సీతారామయ్య, అక్కిన వెంకటేష్, కిలారీ వాసు, మోహనకృష్ణ కిలారి, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేటి నుండి సమ్మెలోకి వెలుగు సిబ్బంది

వెలుగు(వైస్సార్ కేపీ)ఉద్యోగుల సర్వీస్ క్రమబద్ధీకరణ చేయాలి: శ్రీనివాసులు

విశాలాంధ్ర -బాలాయపల్లి : వెలుగు ఉద్యోగుల సర్వీస్ క్రమబద్ధికరణ(పర్మినెంట్)వైస్సార్ కేపీ ఉద్యోగులు తిరుపతి జిల్లా అధ్యక్షులు టి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. తిరుపతి డి ఆర్ డి ఏ ఆఫీస్ నందు నిరసన తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన వెలుగు ప్రాజెక్టు లో రాష్ట్రస్థాయిలో ఎస్ ఇ ఆర్ పి ఆధ్వర్యంలో 2000 సంవత్సరం నుండి కష్టపడిపనిచేస్తున్న 23 సంవత్సరాలుగా వివిధ కేడర్లలో పని చేస్తున్నటువంటి సపోర్టింగ్ స్టాఫ్, ఎం ఎస్ సి సి , ఎల్1,ఎల్ టు,ఎల్3,ఎల్4 కేడర్లో పని చేయడం జరుగుతుంది. ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా వెలుగు సిబ్బంది చేసిన విశేష సేవలను కొనియాడుతూ వెలుగు సిబ్బంది అందరిని పర్మినెట్ చేస్తామని హామీ ఇచ్చారన్నారని తెలిపారు. ఆ హామీని నాలుగు సంవత్సరాలుగా వివిధ పద్ధతుల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ ఎటువంటి పురోగతి లేని కారణంగా గత 15 రోజులు క్రితం సమ్మె నోటీసు ఇచ్చిన ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం తో రేపటి నుండి రాష్ట్రస్థాయి వెలుగు ఉద్యోగులు 4595 మంది సమ్మె బాట పట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర- తిరుపతి రూరల్ : టిడిపి సీనియర్ నేత డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో కొర్లగుంట టిడిపి యువనేత పెరుమాళ్ బాలన్న యువ నేతలు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.శ్రీ రాజరాజేశ్వరి మఠంలో ఆయన ఆయుష్షు కోసం అలాగే ఆయన నాయకత్వం ఈ రాష్ట్రానికి ఎంతో అవసరమని ఆయన ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ మూర్తి స్వామి ఆశ్రమంలో మంగళవారంమృత్యుంజయ హోమం నిర్వహించడం జరిగింది. అలాగే 7వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి తెలుగు మహిళా నాయకురాలు విజయ ఆధ్వర్యంలో అలిపిరి శ్రీవారి పాదాల చెంత 108 టెంకాయలు కొట్టి బాలన్న నాయకత్వం లోకేష్ నాయకత్వం బాగుండాలని కోరడం జరిగింది.బాలన్న యువసేన ఆధ్వర్యంలో జగదీష్, కిషన్ , దత్తు రుయా హాస్పిటల్ లో పేషెంట్లకు పండ్లు కేకులు అందజే శారు.అలాగే రాష్ట్ర యువత అధికార ప్రతినిధి అయినటువంటి పెరుమాళ్ మధు ఆధ్వర్యంలో తెలుగు యువత నాయకులు వివేక్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నారా లోకేష్ క్యాలెండర్స్ ని ఆవిష్కరించి బాలున్న యువసేన ద్వారా బాలాజీ కాలనీ గాంధీ రోడ్ ఇతర ప్రాంత శ్రీనివాసపురం నగరంలో క్యాలెం డర్లను ప్రజలకు ఇంటింటికి పంపిణీ చేశారు.డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం లాంటి మంచి నాయకులకు అవకాశం తిరుపతిలో కల్పిస్తూ ఉన్నటువంటి నారా లోకేష్ లాంటి గొప్ప నాయకుల నాయకత్వం చిరకాలం ఉండాలని ఈ రాష్ట్రానికి నారా లోకేష్ లాంటి మొండి ధైర్యం ఉండేవాళ్ళు కావాలని ఆయన మంచి కోరుతూ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

గాంధీపురంలో చెవిరెడ్డి లక్ష్మీకి ఘన స్వాగతం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : జగనన్న సంక్షేమం.. ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును వివరిస్తూ ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ చేపట్టిన గడప గడపకు ఆత్మీయ పలకరింపుకు విశేష స్పందన లభించింది.తిరుపతి రూరల్ మండలం గాంధీపురం పంచాయతీలో మంగళవారం గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనుల గురించి సమగ్రంగా వివరించారు.గత ఎన్నికల్లో తన భర్త చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పట్ల చూపిన ఆదరణకు కట్టుబడి నిరంతరం ప్రజల అవసరాలు తీర్చుతూ ప్రతి ఒక్కరికీ మేలు చేశారని వివరించారు.వచ్చే ఎన్నికల్లో తన బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే తండ్రికి తగ్గ తనయుడుగా ప్రజా సేవకై పనిచేస్తారని విజ్ఞప్తి చేయగా జనం నుంచి సానుకూలత వ్యక్తమైంది. కరోనా సమయంలో చేసిన మేలును తలుచుకున్న కొంత మంది మహిళలు,వయో వృద్ధులు తప్పకుండా చెవిరెడ్డి బిడ్డ మోహిత్ రెడ్డికి ఓటు వేసి రుణం తీర్చుకుంటామని మాట ఇచ్చారు. యువకుడు,చదువుకున్న వ్యక్తి, పెద్దల పట్ల గౌరవం కలిగిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజా జీవితంలోకి వచ్చినందున ఒక్క అవకాశం ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా యర్రావారిపాలెంలో లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - తిరుపతి :రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షిస్తూ యువతకు పెద్దపీట వేయడమే నారా లోకేష్ ప్రధాన ధ్యేయమని యర్రా వారిపాలెం టిడిపి నాయకులు అన్నారు. మంగళవారం యర్రావారిపాలెం మండలం బోడెవాండ్లపల్లి శివాలయం దగ్గర టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలనను యర్రావారిపాలెం మండల టిడిపి, తెలుగు యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శివాలయం లో పూజలు నిర్వహించి అనం తరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సారి చంద్రబాబుగారు సి ఎమ్ అవుతా రని,ఈ రాక్షస పాలన కు చామరగీతం పాడటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని టిడిపి నాయ కులు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండలంలోని టిడిపి జనసేననాయకులు పాల్గొన్నారు.

నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకల్లో రక్తదానం

విశాలాంధ్ర- గుడిపాల : చిత్తూరు నియోజకవర్గంలో టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో భాగంగా జి జె యం అధినేత గురజాల జగన్మోహన్ నాయుడు ఈరోజు చారిటబుల్ ట్రస్ట్ ఆఫీస్ వద్ద రక్తదా శిబిరం ఏర్పాటు చేశారు అనంతరం భారీ కేకును కట్ చేసి వచ్చినటువంటి పార్టీ కార్యకర్తలకు మరియు అభిమానులకు కేకులు పళ్ళు పంచిపెట్టారు, అనంతరం ఎంపిక చేసినటువంటి పేదవాళ్లకు చిరు వ్యాపారులకు వ్యాపార నిమిత్తం తోపుడుబళ్లను బహుకరించారు తోపుడుబండ్లు అందుకున్న చిరు వ్యాపారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు రాబోవు సార్వత్రిక ఎన్నికలలో గురజాల జగన్మోహన్ నాయుడు పోటీ చేస్తే అఖండ మెజారిటీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

మంత్రి రోజాపై జడ్పీటీసీలు అసమ్మతి స్వరం

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్ర మంత్రి రోజాపై నగిరి నియోజకవర్గానికి చెందిన వడమాల పేట నింద్ర జడ్పిటిసిలైనా మురళీధర్ రెడ్డి మల్లీశ్వరిలు అసమ్మతి వ్యక్తం చేశారు. మంగళవారం చిత్తూరులో జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ.మాపై కక్ష సాధింపు తో మంత్రి రోజా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారు .అభివృద్ధి కార్యక్రమాలను సైతం అడ్డుకుంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిషత్ లో జడ్పిటిసి లకు ప్రత్యేక భవనాలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు తమకు కార్యాలయాలకు భవనం కేటాయించలేదన్నారు. గత ఎమ్మెల్యే ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే అయినా రోజా విజయం కోసం కష్టపడి పని చేసినట్టు చెప్పారు. తమకు జరుగుతున్న అన్యాయాలపై చిత్తూరు ఉమ్మడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ ను నిలదీశామని చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు కూడా సక్రమంగా స్పందించలేదన్నారు. రానున్న ఎన్నికల్లో నగిరి టికెట్ ను మంత్రి రోజాకు ఇవ్వద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఫిర్యాదు చేస్తామన్నారు. నగిరి టికెట్టు రోజాకిస్తే ఎట్టి పరిస్థితుల్లో సహకరించే పరిస్థితి లేదన్నారు.

ముక్కంటి సేవలో దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వ రస్వా మిని మంగళవారం ప్రముఖ చలనచిత్ర దర్శకులు ఎస్వీ కృష్ణారెడ్డి దర్శిం చుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు దక్షిణ గోపురం వద్ద స్వాగ తం పలికారు. ఎస్వీ కృష్ణారెడ్డి మొదట ప్రత్యేక రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శిం చుకున్నారు. దర్శనానంతరం గురుద క్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసా దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో సతీష్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కోట: తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు కోటలో మంగళవారం ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీలో అభిమానుల నడుమ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.అనంతరం కోటపట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు రొట్టెలు,పండ్లు పంపిణీ చేశారు .ఈకార్యక్రమంలో ఎంపీపీలు షంషుద్దీన్,దారా సురేష్,బీసీసెల్ జిల్లాకార్యదర్శి తీగల సురేష్ బాబు,మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి షేక్ జలీల్ అహ్మద్,మధు యాదవ్,నెల్లూరుమోహన్ రెడ్డి, బాబు,తల్లం శ్రీనివాసులు,పోలమ్మ పలువురు అభిమానులు పాల్గొన్నారు.

మోనాశ్రీ ట్యుటోరియల్స్ విద్యార్థికి బంగారు పతకం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: జాతీయ స్థాయిలో ఇటీవల నిర్వహించిన సైన్సు ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీకాళహస్తి పట్టణం బీపీ అగ్రహారం త్యాగరాజవీధిలో గల మోనాశ్రీ ట్యుటోరియల్స్ విద్యార్థి లిఖిత్ కు బంగారు పతకం లభించింది. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ పరీక్షల్లో లిఖిత్ ఎనిమిదవ తరగతి విభాగంలో మొదటి ర్యాంకు సాధించాడు. బంగారు పతాకం సాధించిన లిఖిత్ కు పలువురు అభినందించారు. ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన విద్యా జ్యోతి హై స్కూల్, భాష్యం హై స్కూల్ , ఇద్దరు విద్యార్థులు పరీక్షల్లో ప్రత్యేక ప్రతిభ కనబరిచి బంగారు పతాకం సాధించడం ఆ ఇద్దరు విద్యార్థులు ధనుష్క, లిఖిత్ మోనా శ్రీ ట్యుటోరియల్ నందు శిక్షణ తీసుకొని బంగారు పతకం సాధించడం అభినందనీయమని పలువురు అభినందించారు .మోనాశ్రీ ట్యుటోరియల్స్ నిర్వాహ కురాలు వినుకొండ మాధురి కృషి ఫలితంగానే తమకు మొదటి ర్యాంకు వచ్చిందని ధనుష్క ,లిఖిత్ ఈ సందర్భంగా తెలిపారు. మోనాశ్రీ ట్యుటోరియల్స్ ట్యుటోరియల్స్ లో క్రమశిక్షణతో కూడిన ఉత్తమ విద్య బోధించడం వలనే ఇక్కడ చదివే విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని తల్లిదండ్రులు చెబుతున్నారు. మోనాశ్రీ ట్యుటోరియల్స్ నిర్వాహకురాలు వినుకొండ మాధురి అంకితభావాన్ని తల్లిదండ్రులు, విద్యార్థులు కొనియాడుతున్నారు. ఈ సందర్భంగా వినుకొండ మాధురి మాట్లాడుతూ... తమ టూటోరియల్ నందు అర్హత కలిగిన అధ్యాపక బృందం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే తమ లక్ష్యమని భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ర్యాంకులు సాధించడానికి కృషి చేస్తామన్నారు. ఇందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సహకారం కావాలని మాధురి కోరారు.

నెహ్రూ మునిసిపల్ స్కూల్ ని పరిశీలించిన ఎడ్యుకేషన్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్

విశాలాంధ్ర- తిరుపతి : నాడు నేడు స్కూల్ పనుల క్రింద చేపట్టిన అభివృద్ధి పనుల గురించి రాష్ట్ర ప్రభుత్వ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ మంగళవారం తిరుపతిలోని శ్రీ పండిట్ జవహరలాల్ నెహ్రూ మునిసిపల్ హైస్కూల్ ను తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ తో కలిసి పరిశీలించారు. హైస్కూల్లోని తరగతి గదులను, డిజిటల్ బోర్డులను పరిశీలించి తగు సూచనలు జారీ చేసారు. నాడు నేడు స్కూల్ పనుల క్రింద అభివృద్ధి పరిచిన తరగతి గదుల నిర్మాణాలను, మరుగు దొడ్లను అదేవిధంగా ఆర్వో సిస్టమ్ ద్వారా ఏర్పరిచిన త్రాగునీటి పనితీరును పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు నేడు స్కూల్ యొక్క ప్రధాన ఉద్దేశం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా భోదనను మెరుగు పరిచి విద్యార్థులను ఉన్నత స్థాయి చదువులకు దగ్గర చేయాలనే లక్ష్యంతో ముందుకెలుతున్నట్లు తెలిపారు. చేపట్టిన నాడు నేడు పనుల వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత ఐఏఎస్, విద్యాశాఖ ఆర్జేడి వెంకటకృష్ణ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి శేఖర్, ఎంఈవో భాలాజి, హైస్కూల్ హెడ్ మాస్టర్ మునిశేఖర్, మునిసిపల్ కార్పొరేషన్ ఎస్.ఈ మోహన్, ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జలదంకి హరిష్మ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం

విశాలాంధ్ర- నాయుడుపేట : నాయుడుపేట మండలపరిధిలో వేముగుంటపాలెం గ్రామంనందు మంగళవారం సర్పంచ్ జలదంకి హరిష్మ ఆధ్వర్యంలో వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువనాయకులు జలదంకి విజయబాబురెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పథకాలైన, ప్రధానమంత్రి ఉజ్వలయోజన,విశ్వకర్మ యోజన, జన్ దన్ యోజన, దీన్ దయాల్ అంత్యోదయయోజన, అటల్ పెన్షన్ యోజన,జీవన్ జ్యోతి బీమా యోజన,కిసాన్ సమ్మాన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన ప్రయోజనాల గురించి, సామాన్య ప్రజలకు అర్థమయ్యే విధంగా వివ రించారు. పథకాలను ప్రజలందరికీ తెలియజేసే విధంగా అధికారులు చొరవ చూపాలని అన్నారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని అధికారులను కోరారు.గ్రామస్థులకు అధికారులు అయుష్మాన్ భారత్ కార్డులు అందజేశారు, డ్రోన్ ద్వారా ఎరువులు, పురుగు మందులు వాడటం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఏఎంసీ మాజీ డైరెక్టర్ కామిరెడ్డి రాజారెడ్డి,పంచాయతీ సెక్రటరీ ప్రవల్లిక, సచివాలయం సిబ్బంది కోదండరామ్,లోకేష్,ప్రియాంక,రామ్ కుమార్ ఆదినారాయణ,హెల్త్ ప్రొవైడర్ గ్రామ వాలంటీర్లు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

కోరమండల్ ఫుట్బాల్ క్లబ్బుల చాంపియన్‌షిప్

విశాలాంధ్ర- తిరుపతి రూరల్ : మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ మూడు జిల్లాల స్థాయిలో జరిగిన కోరమండల్ ఫుట్బాల్ క్లబ్బుల చాంపియన్షిప్ ని తిరుపతి జిల్లాకు చెందిన సీనియర్ ఫుట్బాల్ టీం సాధించడం జరిగింది వీరు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారు. దీనికి సంబంధించిన అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి జిల్లా క్రీడా అధికారి సయ్యద్ సాహెబ్ అతిథులుగా తిరుపతి ఒలింబికా స్టేషన్ అధ్యక్షులు వై ప్రవీణ్ కార్యదర్శి శ్రీధర్ విచ్చేశారు ఈ సందర్భంగా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ డైనమాస్ ఫుడ్ బాల్ క్లబ్ చొరవ తీసుకొని తిరుపతి జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ సహకారంతో మంచి ఫుట్బాల్ క్రీడాకారుల్ని తయారు చేయడం అభినందనీయమని వారు సాధించిన విజయంతో పాటు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సుధాకర్ గారు కార్యదర్శి ఏ రెడ్డప్ప కోచ్ వినోద్ బివి రమణ చంద్రారెడ్డి మునయ్య మరియు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

కాంప్లాన్‌కు అంబాసిడర్‌గా హీరోయిన్ స్నేహ

విశాలాంధ్ర- తిరుపతి రూరల్ : జడస్ వెల్నెస్ లిమిటెడ్ కు చెందిన ప్రముఖ హెల్త్ ఫుడ్ డ్రింక్ అయిన కాంప్లాన్ కు సుప్రసిద్ధ దక్షిణ భారత నటి స్నేహ తో తమ నూతన ప్రచారం "ఐయామ్ కంప్లాన్ బాయ్/గర్ల్" ను ప్రారంభించింది. కొత్త కమ్యూనికేషన్‌లో స్నేహ ఎదుగుతున్న పిల్లల కోసం ప్రోటీన్ యొక్క ఆవశ్యకతను వెల్లడించనున్నారు. ఇతర ప్రముఖ పిల్లల ఆరోగ్య ఆహార పానీయాల కంటే 63% ఎక్కువ ప్రోటీన్‌ను కలిగి ఉన్న కాంప్లాన్‌ను ఉత్తమ పరిష్కారంగా సిఫార్సు చేశారు. 34 ముఖ్యమైన పోషకాలతో పాటు పిల్లల ఆరోగ్య ఆహార పానీయాల కంటే మిన్నగా 63% ఎక్కువ ప్రోటీన్ ఇందులో ఉందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా జెడ్ ఎస్ వెల్నెస్ సీఈఓ తరుణ్ అరోరా మాట్లాడుతూ, "పిల్లల ఆరోగ్య ఆహార పానీయాల విభాగంలో కాంప్లాన్ ఒక ఐకానిక్ బ్రాండ్. ఇది 100% మిల్క్ ప్రోటీన్‌ను కలిగి ఉంది. పిల్లల పూర్తి ఎదుగుదలకు సరైన పరిమాణంలో మంచి నాణ్యమైన ప్రోటీన్‌ను అందించాల్సిన అవసరాన్ని మేము కొన్ని సంవత్సరాలుగా తల్లులకు తెలియజేస్తున్నామన్నారు. దీనిని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జనసేన-టీడీపీ కూటమికి అండగా నిలవండి -వినుత కోటా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన-టీడీపీ కూటమికి అండగా నిలవాలని జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 'జనసేన విజయ యాత్ర- ఏపీ నీడ్స్ పవన్ కల్యాణ్' కార్యక్రమంలో భాగంగా 42వ రోజైన మంగళవారం శ్రీకాళహస్తి మండలం కె.రామాపురం పంచాయతీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. స్థానికులు ఆమెకు బాణసంచా, మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. వినుత ఉమ్మడి మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వ ఆవశ్యకతను తెలియచేశారు. అదేవిధంగా వైసీపీ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదుసూధన్ రెడ్డి చేస్తున్న అవినీతి, అక్రమాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, ఐటీ కో-ఆర్డినేటర్ కావలి శివకుమార్, నాయకులు పేట చంద్ర శేఖర్, తోట గణేష్, రవి కుమార్ రెడ్డి, జ్యోతి రామ్, పేట చిరంజీవి, శారద , కవిత, హేమంత్ గౌడ్, చిన్న మునెయ్య, రాజేష్, సురేష్, జనసైనికులు దినేష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దారు సుధీర్ రెడ్డి సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - తొట్టంబేడు : అనతి కాలంలోనే మండల ప్రజలందరి వద్ద మంచి పేరు తెచ్చుకుని సమస్యల పరిష్కారంలో జిల్లా స్థాయిలో ముందున్న వ్యక్తిగా తొట్టంబేడు తహసీల్దారు ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డి ఉంటారు. శ్రీకాళహస్తి మండలంలో డిప్యూటీ తాసిల్దార్‌గా సుదీర్ఘంగా సేవలందించి తొట్టంబేడు తహసీల్దారుగా బాధ్యతలు తీసుకున్న రోజు నుంచి కార్యాలయంలో మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ రైతన్నలు సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తూ ముందుకు పోతున్నారు. రైతన్నలకు మండల ప్రజలకు అర్జీదారులకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులున్నా తన దృష్టికి వస్తే సంబంధిత అధికారులను పిలిపించి వారికి దిశానిర్దేశ్యం చేసి మరోసారి వారు కార్యాలయానికి వచ్చి ఇబ్బంది పడకుండా సమస్యను పరిష్కరించేలా చూస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందజేయడంలోనూ ముందు వరుసలో ఉన్నారు. జిల్లా సచివాలయం నుంచి వచ్చిన స్పందన అర్జీలను ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష నిర్వహించి తక్షణం సమస్యను పరిష్కరించేందుకు ఎంతో కృషి చేస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం డీకేటీ భూముల రిజిస్ట్రేషన్‌ను ఎంతో చక్కగా నిర్వహించారు. ప్రభుత్వం 20 ఏళ్ల పాటు సాగులో ఉన్న, ఆధీనంలో ఉన్న భూములకు పట్టాలు మంజూరు చేసేందుకు నిర్ణయించింది. ఇందులో ఎలాంటి పొరబాట్లకు వివాదాలకు తావు లేకుండా చూడాల్సిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. అయితే మండల తహసీల్దారు ఈ విషయంలో అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి 20 ఏళ్లు పైబడి సాగులో ఉన్న వారందరికి న్యాయం చేశారు. అలాగే ఓటర్ల జాబితాలో అన్ని పార్టీల నుంచి ఎలాంటి విమర్శలు లేకుండా చక్కగా చేసినట్లు పలువురు ప్రసంశిస్తున్నారు.

ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాధా రంగా మిత్రమండలి శ్రీకాళహస్తి నియోజకవర్గం ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127 వ జయంతి ఉత్సవం శ్రీకాళహస్తి లోని కార్గిల్ సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ కి నియోజకవర్గ అధ్యక్షులు సిద్ధులు ప్రసాద్ పూలమాలతో గౌరవించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మోహన్ రావు ఉపాధ్యక్షుడు సుబ్బారావు, పట్టణ అధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి అనిల్, ఉపాధ్యక్షుడు గోపి , ఉప కార్యదర్శి సతీష్ కుమార్, కోశాధికారి సుధాకర్, కాపు సంక్షేమ సేన నియోజవర్గ అధ్యక్షుడు వేణుగోపాల్ నాయుడు, పట్టణ గౌరవ అధ్యక్షులు వెంకట ప్రసాద్, తొట్టంబేడు మండల అధ్యక్షుడు చిరంజీవులు, కొండు గారి విజయ్ కుమార్, సిద్ధులుగారు మురళి తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో ఘనంగా నారా లోకేష్ 41వ జన్మదిన వేడుకలు

(ఫోటో 54,55)

విశాలాంధ్ర- తిరుపతి రూరల్ : రామచంద్రాపురం మండల కేంద్రము లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 41వ జన్మదినం వేడుకలు మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పులివర్తినాని ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరి ఆధ్వర్యంలో ప్రధాన కూడలిలో అన్నదానం చేశారు లో నారా లోకేష్ ఈ సందర్భంగా తిరుమల రెడ్డి మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడిగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపుతు మరోపక్క యువత భావితరాల బంగారు బాటలు వేస్తూ పార్టీ బలోపేతానికి నిరంతర శ్రామికుడులా ఎక్కడ కష్టం ఉంటే అక్కడ నేను ఉంటాను అని నిరూపించి ప్రజల ఆశీస్సులు పొందుతున్నారు కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ పార్టీ అధ్యక్షులు ఉమాపతి నాయుడు,కోరా హరిప్రసాద్, మండల నాయకులు మహేష్ నాయుడు, మధుసూదన్ రెడ్డి,సురేంద్ర నాయుడు, ముచ్చేలి డిల్లీ నాథ్ రెడ్డి,కొట్టే ధనుంజయ రెడ్డి కొట్టే గిరిధర్ రెడ్డి, కొల్లం గుంట మునిరామిరెడ్డి,చెంగయ్య యాదవ్, చంద్రబాబు యాదవ్, నాధముని యాదవ్, దుర్గసముద్రం హరిప్రసాద్ చెరుకూరి రవి, తెలుగు యువత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పాలనకై మళ్ళీ జగనన్ననే గెలిపించండి :తుడా చైర్మన్ చెవి రెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - పాకాల : రాష్ట్రంలో ప్రజల పాలన కొన సాగేందుకు మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించాలని తుడాచైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం పాకాల మండలంలోని గాదంకి, లింగనపల్లి , కే .వడ్డేపల్లి, ఇరంగారిపల్లి గ్రామపంచాయతీలలో మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో సంక్షేమ పథకాల అమలులో మన రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా బడుగు, బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించారని,. అమ్మ ఒడి, విద్యా కానుక, విద్యా దీవెన, నాడు నేడు వంటి పథకాల ద్వారా విద్యాప్రదాతగా నిలిచారన్నారు. పల్లెలు నూతన రహదారులు , గ్రామ సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్ లు తో అందంగా రూపుదిద్దుకున్నాయన్నారు. పాకాల మండలంలో ప్రతి గడపకు సంక్షేమ నిధులు అందాయని గుర్తు చేశారు. ఇవే కాకుండా గాదంకి పంచాయతీలో 5. 65 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయని లింగన పల్లి గ్రామపంచాయతీలో 4.10 కోట్లు, కే వడ్డేపల్లి గ్రామపంచాయతీలో 3.23 కోట్ల రూపాయలతో , ఇరం గారి పల్లి గ్రామపంచాయితీలో7.87 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. 2014 ,2019 ఎన్నికల లో తన తండ్రిని ఆదరించిన విధంగానే ప్రజా సేవ చేసేందుకు తనకు అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లోకనాథం , సర్పంచులు ,ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు వైకాపా నాయకులు పాల్గొన్నారు .

సంక్షేమ సారధికి మరోసారి పట్టం కట్టాలని విజ్ఞప్తి.

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి పంచాయతీ పరిధిలోని రెడ్డి వీధి, ముకుంద వీధి, మూలస్థాన ఎల్లమ్మ గుడి వీధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నిర్వహించారు. ముందుగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన తర్వాత గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ జాబితాలను అందజేశారు. ఆ తర్వాత ప్రతి ఇంటా లబ్దిదారులతో మాట్లాడి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. స్థానిక ప్రజలు హర్షిత్ రెడ్డికి హారతులు పట్టి సాదరంగా ఆహ్వానించారు. కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన మేలును ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకున్నారు. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి గురించి హర్షిత్ రెడ్డి వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించాలని అభ్యర్థించారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హర్షిత్ రెడ్డి మండల అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోరాట ఫలితంగా అంగనవాడి సమ్మె విజయవంతం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్ సిపిఐ పుత్తూరు పట్టణంలోనే తాసిల్దార్ కార్యాలయ ఎదురుగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు ఆధ్వర్యంలో 43 రోజులకు సమ్మెను నిర్వహించి నిన్న జరిగినటువంటి చర్చల్లో సిఐటియు రాష్ట్ర నాయకులు బొత్స సత్యనారాయణ సజ్జల రామకృష్ణారెడ్డి చర్చలు జరిపి 11 డిమాండ్లను రాత పూర్వకంగా రాయించుకుని జీవో ఇస్తామని హామీ ఇవ్వడంతో సమ్మెను విరమించడం జరిగింది సిఐటియు సిపిఐ పోరాట ఫలితంగానే ఈ రాష్ట్ర ప్రభుత్వ స్పందించి వారి సమస్యలను సానుకూలంగా స్పందించి పరిష్కరించినందుకు జగన్మోహన్ రెడ్డికి హర్ష వ్యక్తం తెలియజేశారు

టీడీపీకి వారిధి- కార్యకర్తల సంక్షేమానికి సారధి నారా లోకేష్

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్ : నగిరి నియోజకవర్గం పుత్తూరు పట్టణ తెలుగు యువత అధ్యక్షులు బి.ఎస్. హరి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టిన రోజు వేడు కలు ఘనంగా జరిగాయి. లోకేష్ పుట్టిన రోజును పురస్కరించకుని శ్రీ ద్రౌపదీ ధర్మరాజుల సమేత దేవస్థానం, తోపులో అశేష జన వాహినీ మధ్య లోకేష్ పుట్టిన రోజును బాణా సంచాలను పేల్చి,15 కేజీల కేకును రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు డిఎస్ గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ యుగంధర్, చేతుల మీదుగా కట్ చేసి లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి గాలి భాను ప్రకాష్ నాయకత్వం వర్ధిల్లాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసి లోకేష్ పట్ల, తెలుగుదేశం పార్టీ పట్ల వారికి ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. చంద్రబాబు నాయుడి వలే లోకేష్ కూడా మంచి విజన్ ఉన్న నాయకుడని, తమ భవిష్యత్తు నాయకుడు ఆయనేనన్నారు. యువగళం పేరిట ఆయన నిర్వహించిన పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరధం పట్టారన్నారు.నగరిలో గాలి భాను ప్రకాష్ గెలవడం, ప్రతి సమస్యకు లోకేష్ పరిష్కారం చూపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణాకరన్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగరెడ్డి, జిల్లా టి.ఎన్.టి యు.సి అధ్యక్షులు మాధవ నాయుడు, నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు శ్రీరామ్ పుత్తూరు పట్టణ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు అడుసుమల్లి నవీన్ ముస్లిం మైనార్టీ జిల్లా అధికార ప్రతినిధి నబీ మస్తాన్ పుత్తూరు పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు ఎలుమలై రెడ్డి 4,9వ వార్డ్ కౌన్సిలర్లు కేశవాచ్చారి రాధ,1,2,3 9, 26 వ వార్డ్ ఇన్చార్జిలు సంతోష్,కాశీ,కేశవ,వి.డి అశోక్,లక్ష్మి పతి, పుత్తూరు మహిళా ప్రధాన కార్యదర్శి మోహన, నియోజకవర్గంలో బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఇళయరాజా, పార్థి బన్ బావాజీ చిదంబరం నాగరాజు కుమార్ నారాయణ మహేష్ చొక్కలింగారెడ్డి,చిరంజీవి,మహేష్త రాజా, యుగుందర్ రంజిత్,దాము పాల్గొన్నారు.

చెవిరెడ్డి పెళ్లి కానుక పంపిణీ

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలోని ఇరంగారి పల్లి గ్రామపంచాయతీ పాలినేనివారి పల్లెలో త్వరలోవివాహం చేసుకోబోతున్న వధూవరులకు చంద్రగిరి శాసన సభ్యులు చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి పెళ్లి కానుకను అందించారు. గత కొంతకాలంగా చంద్రగిరి నియోజకవర్గంలో వివాహం చేసుకొనే నూతన వధూవరులకు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన సొంత నిధులతో పెళ్లి కానుకను అందిస్తున్నారు. ఇందులో భాగంగా త్వరలో పెళ్లి చేసుకోబోతున్న పాలనేని వారి పలికి చెందిన వరుడు షేక్ ముసదీక్, వధువు తరున్నూమ్ వివాహం సందర్భంగా బంగారు నల్లపూసల దండ, వెండి కాలి మెట్టెలు, స్వీట్ బాక్స్, వివాహ శుభాకాంక్షలు తెలియజేస్తూ ముద్రించిన గ్రీటింగ్ కార్డులను పంపారు. వీటిని స్థానిక సర్పంచ్ వసంత నందగోపాల్, వై కాపానేంద్రగుంట డివిజన్ అధ్యక్షులు గుండ్లురు సురేష్ వధూవరుల తల్లిదండ్రులకు అందజేశారు.

NOTICE

It is to inform Sri. G. Chandrasekhar has obtained Environmental Clearance from SEIAA Andhra Pradesh Ministry of Environment. Forest and Climate Change (MoEF&CC). Government of India through order No. SEIAA/AP/CTR /MIN/12/2021/3756/177.23&174.15,Date:15.03.2022 for Road Metal & Building Stone mine Project in the total area of 3.971Ha at Sy. No. 864, Mudaramdoddi Village, V.Kota Mandal, Chittoor District, Andhra Pradesh and copies of the clearance letter are available in Ministry of Environment, Forest and Climate Change (MoEF&CC) website.

Sri. G. Chandrasekhar

ప్రకటన

శ్రీ జి. చంద్రశేఖర్, సర్వే నెంబరు. 864లో విస్తీర్ణం 3.971 హెక్టార్లలో ముదరం దొడ్డి గ్రామం, వి.కోట మండలము, చిత్తూరు జిల్లా , ఆంధ్రప్రదేశ్ పర్యావరణ అనుమతులు యొక్క అర్డర్ నం. SEIAA/AP/CTR /MIN/12/2021/3756/177.23&174.15,Date:15.03.2022 న రోడ్ మెటల్ మరియు బిల్డింగ్ స్టోన్ మైనింగ్ కోసం అనుమతులు పొందియున్నారు. ఆ ప్రతులు పర్యావరణ, అటవీ మార్పు మంత్రిత్వ శాఖ(MoEF&CC)వెబ్‌సైట్ నందు లభించును.

ఇట్లు,

శ్రీ జి. చంద్రశేఖర్,

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై ఎస్పీతో కలెక్టర్ సమీక్ష

విశాలాంధ్ర - రేణిగుంట : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 24 న బుధవారం తిరుపతి పర్యటన సందర్భంగా చిన్నపాటి లోపలకు తావివ్వరాదని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి పేర్కొన్నారు.ఎస్పీ పరమేశ్వర రెడ్డి,జాయింట్ కలెక్టర్ శుభం భవల్స్ లతో కలసి మంగళవారం ఉదయం రేణిగుంట విమానాశ్రయం నందు ఈ నెల 24న రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుపతి పర్యటన కు సంబంధించి (ముందస్తు భద్రత లైజన్) పై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 24న బుధవారం తిరుపతి తాజ్ హెూటల్ నందు నిర్వహించే ఇండియా టుడే ఎడ్యుకేషన్ సమ్మిట్ కార్యక్రమంలో పాల్గొననున్నారని అందులో భాగంగా ఎలాంటి చిన్నపాటి లోపలకు తావివ్వరాదన్నారు. ఆ. ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు తాజా హెూటల్ ఇండియా టుడే ఎడ్యుకేషన్ సమ్మిట్ కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించి అనంతరం రేణిగుంట విమానాశ్రయం చేరుకొని ముఖ్యమంత్రి 24న బుధవారం సా.4.05 గం. రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి రోడ్డు మార్గాన 4.30 గంటలకు తాజ్ హెూటల్ చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన ఇండియా టుడే ఎడ్యుకేషన్ సమ్మిట్ కార్య క్రమంలో పాల్గొంటారని తెలి పారు. కార్యక్రమం అనంతరం ముఖ్య మంత్రి తాజ్ హెూటల్ నుండి బయలుదేరి 5.30 గంటలకు రేణిగుంట రేణిగుంట విమానాశ్రయం చేరుకొని తిరుగు ప్రయాణం కానున్నారని భద్రతా ఏర్పా ట్లు పగడ్బందీగా వుండాలని సూచించారు. వైద్య శాఖ స్పెషలిస్ట్ డాక్టర్ల ఏర్పాటు, అంబులన్స్, సేఫ్ రూమ్, అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ అధికారులు ఫైర్ సేఫ్టీ చర్యలు, ఫుడ్ సేఫ్టీ తదితర శాఖలు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచ నలు చేశారు. ఈ సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ బందోబస్తు పటిష్టంగా ఉండాలని విధులు కేటా యించిన పోలిస్ అధికారులకు భద్రతపై తగిన సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్డీవోలు నిశాంత్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, , ఏర్పోర్ట్ సి ఎస్ ఓ రాజశే ఖర్‌రెడ్డి, ఎఎస్పీ విమల కుమారి, జిల్లా ఆర్ అండ్ బి అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల రాజా రఘు వీర్ , పౌర సరఫరాల శాఖ మేనేజర్ సుమతి , జిల్లా ఫైర్ ఆఫీసర్ రమణయ్య , ఇన్స్పెక్టర్ రెడ్డప్ప రెడ్డి సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మెడలు వంచి

విజయం సాధించిన అంగన్వాడీ పోరాటం

ఎస్మా ను సైతం లెక్కచేయని.బెదిరింపులకు బెదరణి పోరాటం అంగన్వాడీ పోరాటం
రాష్ట్రంలో కార్మిక పోరాటాలకు ఐక్య పోరాటాలకు
అంగన్వాడి పోరాటం దారి చూపింది : చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 42 రోజుల పోరాటం 7సార్లు ప్రభుత్వం దిగి వచ్చి చర్చలు జరిపింది విజయం సాధించి నేడు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె విరమణ సభలు జరిగాయి అందులో భాగంగా చంద్రగిరి లో జరిగిన సభను ఉద్దేశించి ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి మాట్లాడుతూ ఈ అంగన్వాడీ పోరాటం బెదిరింపులకు భయపడలేదు అపద్ధాలుకు అవమానాలను లెక్క చేయక పోరాడిన పోరాటమే ఈ విజయం ఈ పోరాటం రాష్ట్ర కార్మిక వర్గానికి దారి చూపిందని ఈ స్ఫూర్తి తో కార్మిక చట్టాల మార్పుకు వ్యతిరేఖంగా ఐక్యపోరాలకు మిలిటెంట్ పోరాటాలకు మార్గం చూపిం చింది. కనీసం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో మరోమారు పోరా టాలకు సిద్ధంగా ఉండాలని కోరారుఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు నాగరాజమ్మ (ఏ ఐ టీయు సి) ప్రేమ (ఐ ఎఫ్ టి యు) వాణిశ్రీ (సీఐటీయూ)- నాయకులు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు.ఈ కార్ర్యమంలో ఏఐటీయుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరా ములు.సీఐటీయూ నాయకులు జీ బి ఎస్.ప్రసాద్ రావు.మధుసూదనరావు అంగన్ వాడి నాయకులు సుజాత నందిని బైయ్యమ్మ నాగరజమ్మ.మాలతి సుజాత లక్ష్మి రాజేశ్వరి మరి యు డప్పుకళాకారులసంఘం సిపిఐ జిల్లా సమితి సభ్యులు రమణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని ఆదరించండి

మీ ఇంటి పనిమనుషులుగా పనిచేస్తాం

- రాష్ట్ర పిసిసి ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: కాంగ్రెస్ పార్టీని ఆదరించండి మీ ఇంటి పని మనుషులుగా పని చేస్తామని రాష్ట్ర పిసిసి ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఏపీ సి సి అధ్యక్షురాలు షర్మిల ఆదేశాలతో మంగళవారం చంద్రగిరిలో వైఎస్ఎంఆర్ కళ్యాణ మండపంలో కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకుల నవీన్ రెడ్డి పార్టీలో చేరారు. ఆకుల నవీన్ రెడ్డిని వేణుగోపాల రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ కెపిఎస్ వాసు కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. చంద్రగిరి కొత్తపేట ప్రధాన రహదారిలో నూతనంగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన నాయకులు, కార్యకర్తలతో వైయస్ఎంఆర్ కళ్యాణమండపం వరకు ర్యాలీగా వెళ్లారు. వేణుగోపాల్ రెడ్డి ని దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ సమావేశం ఏ పార్టీని విమర్శించడానికి నిర్వహించటం లేదు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు ఎలాంటి సమస్య వచ్చినా ఆదుకుంటామని ధైర్యాన్ని నింపటానికి నిర్వహించామన్నారు. కాంగ్రెస్ కుటుంబ సభ్యుల సమస్యలను గుర్తించి మండల పార్టీ నాయకులు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కష్టాల్లో ఉన్న వారి తలుపు తట్టండి వారికి మేమున్నామంటూ భరోసా ఇవ్వండి అన్నారు. కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి మీరంతా అండగా నిలిచినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు వేణుగోపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. చంద్రగిరి నాందిగా పార్టీ ముందుకు వెళుతుందని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పార్టీని ముందుకు నడిపించేందుకు కృషి చేయాలన్నారు. రానున్న సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగిస్తుందన్నారు. కార్పొరేట్ రాజకీ యాలకు చెక్ పెట్టాలని, ఓటర్లకు ప్రజా నాయకులకు సంబంధాలు తెగిపోతుండటం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్య నభ్యసించిన విద్యార్థులంతా ఉపాది లేక ఉసూరుమంటుండం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా అన్ని రంగాల వారికి కులమత తారతమ్యం లేకుండా ప్రాంతీయ తత్వంలో లేకుండా సమాన అవకాశాలు కల్పించి ఆదుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఎద్దుల పురి ఉషను మండల మహిళా అధ్యక్షురాలుగా నియమించారు. ప్రజల సాధకబాధకాలను గుర్తెరిగి వెంటనే స్పందించి సమస్యలను తీర్చగలిగిన సత్తా గల నాయకుడు ఆకుల నవీన్ ను అందిస్తున్నామని మీరంతా ఆయనకు సహాయ సహకారాలు అందించి పార్టీని ముందుకు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, మండల అధ్యక్షులు కొణిదెల రాజేంద్ర, రామ్మూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మెప్మా అర్బన్ మార్కెట్ ను ప్రారంభించిన నేదురుమల్లి

విశాలాంధ్ర - తిరుపతి : వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మెప్మా అర్బన్ మార్కెట్ ను ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, వైయస్సార్సీపి తిరుపతి జిల్లా అధ్యక్షులు,వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త గౌరవ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి మెప్మా సిబ్బంది మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి, వడమాలపేట, డక్కిలి, దొరవారిసత్రం, తడ, సూళ్ళూరుపేట రూరల్,గూడూరు రూరల్,
వెంకటగిరి రూరల్, నగరి, పూతలపట్టు, ఐరాల, తవణంపల్లి, పెనుమూరు,
ఎస్.ఆర్.పురం, చిత్తూరు రూరల్, పలమనేరు రూరల్, గుడుపల్లి, శాంతిపురం
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 94909 52134

నియోజకవర్గంలో మహిళల ఆరోగ్యం కోసం

"క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం

- పింక్ బస్" సేవలను ప్రారంభించిన మంత్రి ఆర్.కె.రోజా
- వడమాలపేటలో పింక్ బస్సు ద్వారా మహిళల కోసం ప్రత్యేక ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : స్విమ్స్ వారి తొలి పించ్ బస్ సేవలు నగరి నియోజకవర్గంలోనే ప్రారంభం కాగా 100వది, 150వది కూడా ఇక్కడే జరగడం విశేషం ఇప్పటి వరకు 14 సార్లు నిర్వహించడం జరిగింది ఆర్.కె.రోజా ఈ సంధర్భంగా వడమాలపేటలో 748 మంది కుటుంభ సభ్యులకు "వైఎస్సార్ ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. ఉద్యోగాలు చేసుకునే మహిళలు, కూలి పనికి వెళ్లే వారి ఆరోగ్యం గురించి పట్టించుకోరని, అలాంటి మహిళల ఆరోగ్యం కోసం క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా చెప్పారు వడమాలపేట మండల కేంద్రంలో మంగ ళవారం నాడు ఏర్పాటు చేసిన పింక్ బస్సు ద్వారా మహిళల కోసం ప్రత్యేకంగా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరంను మంత్రి రోజమ్మ ప్రారంభించారు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తిరుపతి లోని శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆసుపత్రి డైరెక్టర్ మరియు వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్.వి.కుమార్ నేతృత్వంలో నలభై సంవత్సరాలు పైబడిన మహిళల్లో గర్భాశయ ముఖద్వారం, క్యాన్సర్ నిర్ధారణ కోసం ఉచిత స్విమ్స్ వైద్య శిబిరం నిర్వహించారుఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పింక్ బస్సు ద్వారా మహిళల కోసం తొలి వైద్య శిబిరం కూడ నగరి నియోజకవర్గంలోను, ప్రత్యేక ఉచిత క్యాన్సర్ నిర్ధారణ 100 వ వైద్య శిబిరం కూడా వడమాలపేట మండలం టి.సి అగ్రహారంలో జరిగిందని ఆమె గుర్తు చేశారు ఇప్పటివరకు నగరి నియోజకవర్గంలోని రెండు మునిసిపాలిటీలు, ఐదు మండలాల్లో 14 సార్లు పింక్ బస్సు ద్వారా క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాలను నిర్వహించినట్టు చెప్పారు. వడమాలపేటలో 150 వ శిభిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చిత్తూరు తిరుపతి అన్నమయ్య జిల్లాలలో ఇప్పటీ వరకు 13వేల మందికి కాన్సర్ చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలందరు ఆరోగ్యంగా వుండాలని ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలుచేస్తున్నారని చెప్పారు.ఆరోగ్య శ్రీ పథకాన్ని 5 లక్షలనుంచి 25 లక్షల వరకు పెంచినట్లు తెలిపారు ఒక మహిళా ఎమ్మెల్యేగా మంత్రిగా మహిళల సంక్షేమం కోసం వారి ఆరోగ్యం కోసం పనిచేస్తున్నామని తెలిపారు గర్భాశయ, రొమ్ము మరియు నోటి క్యాన్సర్‌కు సంబంధించిన వైద్య పరీక్షలను మహిళలకు ఉచితంగా చేస్తునట్లు చెప్పారు.రాజ్యసభ ఎంపీ శ్రీ వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరో బస్సును ప్రధానం చేశారని తెలిపారు. భవిష్యత్తులో రెండు బస్సులతో క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు వడమాలపేట చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతంలోని 40 ఏళ్లు నిండిన మహిళలందరి కోసం మహిళా వైద్యులు మరియు మహిళా సిబ్బందితో ప్రత్యేకంగా పింక్ బస్సు ద్వారా నిర్వహించిన క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరంలో పింక్ బస్సు ద్వారా మహిళా వైద్యుల పర్యవేక్షణలో రూ.7 వేలు నుంచి10 వేల రూపాయల వరకు ఖర్చు చేయగల గర్భాశయ, రొమ్ము మరియు నోటి క్యాన్సర్‌కు సంబంధించిన వైద్య పరీక్షలను మహిళలకు ఉచితంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా వడ మాల పేట మండలం నందు దాదాపుగా 748 మంది కుటుంబాలకు రూ.25.00 లక్షలు స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులను రాష్ట్ర పర్యాటక క్రీడా శాఖ మంత్రివర్యులు ఆర్కే రోజా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వడమాలపేట మండల ప్రజా ప్రతినిధులు, స్విమ్స్ డైరెక్టర్ అధికారులు, డాక్టర్స్, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.